జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 217 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## కేసీఆర్ ఇచ్చిన జాబ్‌లకు, కట్టిన ఫ్లైఓవర్లకు రిబ్బన్లు కట్ చేస్తూ 'రిబ్బన్ రెడ్డి'గా మారిన

# రేవంత్ రెడ్డి



- యూత్ డిక్లరేషన్ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజం
- బీఆర్ఎస్ హయాంలో 2.02 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు.. 1.60 లక్షల ఉద్యోగాల భర్తీ
- అసెంబ్లీ రికార్డుల ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసింది 16,978 ఉద్యోగాలేనని వెల్లడి
- విద్యా భరోసా కార్డు, ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీల హామీ ఏమైందని ప్రశ్న
- రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడంతో ఒక్కో యువతికి రూ.1.32 లక్షల బకాయి
- పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే జీవో 69ను రద్దు చేయాలి
- జెన్-జీ యువత ఆగ్రహాన్ని తక్కువ అంచనా వేయొద్దు.. రేవంత్ సర్కార్‌కు రాజకీయ రిటైర్మెంట్ తప్పదని హెచ్చరిక
- భీమ్‌గల్‌లో భారీగా విద్యార్థులు, యువత నిరుద్యోగ సదస్సు

**ప్రజాజ్యోతి,భీమ్‌గల్, సెప్టెంబర్ 05:**
ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. భీమ్‌గల్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి, నిరుద్యోగ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు, యువతీయువకులు వేలాదిగా పాల్గొన్న భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

### విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

గత పదేళ్ల కేసీఆర్ పాలనలో బాల్కొండ నియోజకవర్గంలో విద్యారంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండు నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేయించి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేశామని చెప్పారు. భీమ్‌గల్, మోర్తాడ్ కేంద్రాల్లో నైపుణ్య శిక్షణ అందించి యువతకు - మిగతా2లో

## తప్పిపోయిన చిన్నారి కుటుంబ సభ్యులను

# పరామర్శించిన సీపీ సాయిచైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )**
నిజామాబాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రం నుంచి తప్పిపోయిన మూడేళ్ల బాలుడు వేదాన్ష్ కుటుంబాన్ని పోలీసు కమిషనర్ సాయిచైతన్య శనివారం రాత్రి పరామర్శించారు. బాల్కొండ మండలం నాగపూర్ గ్రామానికి చెందిన వేదాన్ష్ అనే చిన్నారి గుర్తుతెలియని మహిళ చేత అపహరణకు గురైన ఘటనపై నిజామాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని సీపీ తెలిపారు. చిన్నారి కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి?ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారి తండ్రి నరేష్ తో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆందోళనను తెలుసుకున్నారు. చిన్నారి ఆచూకీ కోసం పోలీస్ శాఖ ఇప్పటికే చేపట్టిన చర్యలను కమిషనర్ సమీక్షించారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు,ఘటనకు సంబంధించిన ఇతర సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషిస్తూ చిన్నారి ఆచూకీని త్వరితగతిన గుర్తించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే గుర్తుతెలియని మహిళను గుర్తించి, ఆమె ఆచూకీని తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేయాలని, చిన్నారి సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. చిన్నారి కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ ధైర్యం చెప్పి,చిన్నారి ఆచూకీ కోసం పోలీస్ శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిగణిస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.




## హామీలు అమలు చేయడంలో

# కాంగ్రెస్ విఫలమైంది

### నిజామాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )**
తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా పోరాటంలో భాగంగా శనివారం నిజామాబాద్ నగరంలో యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వెయ్యి మందికి పైగా యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాత కలెక్టర్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ పూలాంగ్ ఎక్స్ రోడ్,వర్ని ఎక్స్ రోడ్,ఖిల్లా ఎక్స్ రోడ్,పవన్ టాకీస్ రోడ్,నెహ్రూ పార్క్,బస్ స్టాండ్ మీదుగా సాగి తిరిగి పాత కలెక్టర్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్‌గా మారిందని, ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని విమర్శించారు. ఏ ప్రభుత్వానికైనా సర్దుబాటు చేసుకునేందుకు - మిగతా2లో

## డీజే

# నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించవద్దు

. . . నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి )**
నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నిర్వాహకులు వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ నిబంధనలు,షరతులను తప్పనిసరిగా పాటించాలని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, 5వ టౌన్ సునీల్ లు సూచించారు. శనివారం డీజే నిర్వాహకులు తరుణ్, అరవింద్, సాయి, రంజిత్, ఆదిత్యలను బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎస్సైలు మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన నిబంధనలు, షరతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా డీజేలను వినియోగించరాదని వారికి స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రిజర్వ్ ఫారెస్ట్‌లో టేకు చెట్ల నరికివేతపై కేసు నమోదు









**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ), సెప్టెంబర్ 5:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ పరిధిలో రిజర్వ్ ఫారెస్ట్‌కు ఆనుకుని ఉన్న భూమిలో టేకు చెట్లను నరికివేసిన ఘటనపై అటవీ అధికారులు కేసు నమోదు చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ ప్రభాకర్, బీట్ ఆఫీసర్లు నాగేష్ తదితరులు సెప్టెంబర్ 4,9 2026న ఉదయం 10.30 గంటలకు గన్నారం గ్రామంలోని శివాలయం సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గన్నారం గ్రామానికి చెందిన కుంట లక్పతి రెడ్డి, తండ్రి రాములు అనే వ్యక్తి మేఘన తండా రిజర్వ్ ఫారెస్ట్‌కు ఆనుకుని ఉన్న భూమిలో ఐదు టేకు చెట్లు, మూడు చిన్నంగి చెట్లను నరికివేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత డివిజన్ అటవీ అధికారి నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసినట్లు అటవీ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా అధికారి రవి మోహన్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో అనుమతి లేకుండా చెట్లను నరికివేయడం, వన్యప్రాణులకు హాని కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

## ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, సెప్టెంబర్ 05:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులకు గురువుల ప్రాధాన్యతను వివరించారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, తల్లిదండ్రుల తర్వాత గురువులకు అత్యున్నత స్థానం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించే మంచి విషయాలను పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణచారి మాట్లాడుతూ.. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అనాదిగా వస్తున్న గొప్ప సంప్రదాయమని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల మాటలను పాటించి వారి ఆశీస్సులు పొందాలని సూచించారు.

**గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారికి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, విజయ్, రాజనర్సయ్య, రాజేందర్, గంగాధర్, ప్రవీణ్ శర్మ, ట్వింకిల్, గంగా మోహన్, జ్యోతి, సమత, సబిత, కృష్ణవేణి, శ్యామల, రిషికతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుమ్మిర్యాల్‌లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** మండలం లోని గుమ్మర్యాల్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద లబ్ధిదారులకు అందే ప్రయోజనాలతో పాటు, అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గుమ్మర్యాల్ సర్పంచ్ దేశబోయిన జమున సంజీవ్ యాదవ్, డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, జీపీఓ, కరోబార్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్క అడ్డురావడంతో డ్రైనేజీలోకి దూసుకెళ్లిన కారు

**తృటిలో తప్పిన ప్రమాదం.. కుక్కలు, కోతుల బెడదతో ప్రజల అవస్థలు**





**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 5** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కుక్క అడ్డురావడంతో ఓ కారు అదుపుతప్పి డ్రైనేజీలోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అటువైపు నుంచి వస్తున్న కారుకు ఒక్కసారిగా కుక్క అడ్డుగా రావడంతో డ్రైవర్ బ్రేక్ వేసే క్రమంలో ఎక్స్‌లేటర్‌పై కాలు బలంగా పడింది. దీంతో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పాటు ఎవరికీ గాయాలు కాలేదు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. తృటిలో పెను ప్రమాదం తప్పిందని వారు తెలిపారు.

కుక్కల బెడదతో వాహనదారుల ఇబ్బందులు

ఇందల్వాయి మండల కేంద్రంలో ఇటీవలి కాలంలో వీధి కుక్కల బెడద పెరిగిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై గుంపులుగా తిరుగుతున్న కుక్కలు వాహనాలకు అడ్డుగా వస్తుండటంతో ద్విచక్ర వాహనదారులు, కార్లలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా రోడ్లపై అకస్మాత్తుగా కుక్కలు అడ్డురావడంతో వాహనదారులు బ్రేకులు వేయడం లేదా వాహనాలను పక్కకు మళ్లించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కుక్కలు, కోతుల బెడదపై చర్యలు తీసుకోవాలి

ఒకవైపు కుక్కలు, మరోవైపు కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు కనిపించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వీధి కుక్కల బెడదను నియంత్రించడంతో పాటు కోతుల సమస్యపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు

## చేయూత పింఛన్లకు కటప్ డేట్ ఎత్తివేయాలి

**లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం**

**ప్రభుత్వానికి బీడీ కార్మికుల హెచ్చరిక**




**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 5** చేయూత పింఛన్ల విషయంలో కటాఫ్ డేట్ ను తొలగించాలని అర్హులైన బీడీ కార్మికులు అందరికీ చేయూత పింఛన్లు అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంగడి బజార్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతు రాష్ట్రంలో ఏడు లక్షల 50 వేల మంది బీడీ కార్మికులు ఉండగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఒక లక్ష యాభై వేల మంది కార్మికులు ఉన్నట్లు వివరించారు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చేయూత పింఛన్లకు కటాఫ్ డేట్ ఎత్తివేసి 4016 రూపాయల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత బీడీ పరిశ్రమనే అతి పెద్దదని ఆయన తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తు కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు చాలీచాలని వేతనాలతో బీడీ కార్మికులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అర్హులైన కార్మికులందరికీ తక్షణమే చేయూత పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హేచ్చరించారు ర్యాలీ అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ సత్తేమ్మ రాములు కిషోర్ ఏఐయుకెఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్మూర్ డివిజన్ ప్రధానకార్యదర్శి ఆర్ దామోదర్ ఏపికెఎంఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉపాధ్యక్షులు బి కిషోర్ పిడబ్ల్యూఓ డివిజన్ కార్యదర్శి ఆర్ పుష్పలత డివిజన్ నాయకులు లావణ్య జమున ప్రవీన్ ఏఐయుకెఎస్ నాయకులు బబ్లు ఎల్ గోపి జిపి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## వెల్డింగ్‌తో 'మనబడి' విద్యార్థి చిత్రం.... ఏర్గట్ల కళాకారుడి అద్భుత ప్రతిభ




**ప్రజాజ్యోతి, ఏర్గట్ల సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్గట్ల గ్రామానికి చెందిన కళాకారుడు రాజరాపు సతీష్ తన ప్రతిభను చాటుకున్నారు. వెల్డింగ్ పనితనంతో 'మనబడి' విద్యార్థి చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని వినూత్న ఆకృతులు, చిత్రాలను తయారు చేస్తూ సతీష్ ఇప్పటికే గ్రామంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, సైనిక దినోత్సవం, పోలీసు అమరవీరుల దినోత్సవం తదితర సందర్భాల్లో ఆయన రూపొందించిన కళాకృతులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళపై ఉన్న మక్కువతోనే వినూత్న కళాకృతులను రూపొందిస్తున్నట్లు సతీష్ తెలిపారు. తన నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు సతీష్‌ను అభినందించారు.

## చాక్లెట్, బిస్కెట్లు ఇస్తామని చెప్పి చిన్నారులను ఎత్తుకెళ్లే వారిపై అప్రమత్తంగా ఉండాలి





**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 5.** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చాక్లెట్ ఇస్తానని చెప్పి ఓ చిన్నారిని ఎత్తుకెళ్లిన ఘటనపై పోలీసులు అప్రమత్తం చేశారు. ఈ విషయాన్ని ఇందల్వాయి ఎస్సై బి. సుమలత వెల్లడించినట్లు సమాచారం. చిన్నారులను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు చాక్లెట్లు, బిస్కెట్లు ఇస్తామని నమ్మించి వారిని తమ వెంట తీసుకెళ్లే అవకాశం ఉందని ఎస్సై హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలు ఒంటరిగా బయటకు వెళ్లకుండా చూడాలని, అపరిచిత వ్యక్తులు చాక్లెట్, బిస్కెట్ లేదా ఇతర వస్తువులు ఇస్తామని చెప్పినా వారి వెంట వెళ్లవద్దని తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, చిన్నారులను అనుమానాస్పదంగా తీసుకెళ్తున్నట్లు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై బి. సుమలత కోరారు. అలాగే, పోలీసులు సూచించిన ఫోన్. 8712659837.నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. చిన్నారుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే స్వయంగా ఎదుర్కొనే ప్రయత్నం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

## కాంగ్రెస్ మెడలు వంచే వరకు పోరాటం

**ఛలో ఇందిరాపార్క్ దీక్షలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ) :** రాష్ట్రంలోని రైతులు, అమాయకుల భూములను రాష్ట్ర ప్రభుత్వం 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు. శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన దీక్షకు ఇందూరు నుంచి భారీగా తరలివెళ్లారు. అంతకుముందు దీక్షకు వెళ్లే వాహనాలకు ఇందలవాయి టోల్గేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ మెడలు వంచే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. అమాయక ప్రజల భూములతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని 22 ఏ చట్టం చెబితే... ఈ ప్రభుత్వం మాత్రం రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు గురువులే మార్గదర్శకులు

**గడ్కోల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జరుపుకోవడం ఉపాధ్యాయ వృత్తికి దక్కిన విశిష్ట గౌరవమని ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ చిలుక శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలు చెబుతూ సెల్ఫ్ గవర్నెన్స్ డే జరుపుకున్నారని హెడ్మాస్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిమాన్షు, అయాన్, విశ్వ, తేజేష్, నుతేజ్, మల్లికార్జున్, ఆదర్శ, లక్ష్విత, శ్రీహిత, రియాంస, శ్రీవాణి, గణన, శ్రీరామ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుక శ్రీనివాస్, ఉపాధ్యాయులు,దిలీప్, మాజార్,సంధ్య, జ్యోతి, స్నేహ,శైలజ , విద్యార్థులు పాల్గొన్నారు

# కొత్త చరిత్ర సృష్టించిన నిజామాబాద్ యువ రైఫిల్ షూటర్లు

రైఫిల్ షూటింగ్ లో రెండు పతకాలు

ఇద్దరు యువ షూటర్లకు ఘన సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ) :** నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ షకీర్ కుమారుడు మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్, మసూద్ అలీ ఖాన్ కుమారుడు మహమ్మద్ మొహతాషమ్ అలీ ఖాన్ లు తొలిసారిగా రైఫిల్ షూటింగ్ పోటీలలో పాల్గొని కొత్త చరిత్ర సృష్టించారు. రైఫిల్ షూటర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ 2023లో తన తొలి అడుగు వేశారు. 2026 ఆగస్టు 19 నుండి 21 వరకు సంగారెడ్డిలో జరిగిన జూనియర్ కేటగిరీ 300 మీటర్ల రైఫిల్ ఈవెంట్స్ పోటీలో రజత పతకాన్ని, ఓపెన్ బిగ్ బోర్ 300 మీటర్ల పోటీలో కాంస్య పతకాన్ని గెలుచుకొని, తన తొలి పోటీలోనే రెండు పతకాలు సాధించి, తన ప్రతిభను, సామర్థ్యాలను నిరూపించుకొని సంచలనం సృష్టించారు. తద్వారా, మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ రాబోయే జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు కూడా అర్హత సాధించినట్లు ప్రకటించారు. ఇందుకోసం అతను తన తండ్రి ముహమ్మద్ అబ్దుల్ షకీర్ మాస్టర్ షూటర్ ఖ్వాజా ముబషీర్ అలీ ఫరూఖ్ మార్గదర్శకత్వంలో రైఫిల్ షూటింగ్‌లో శిక్షణ పొందుతూ ముందుకు సాగుతున్నాడు. అదేవిధంగా, ముహమ్మద్ మొహతాషమ్ అలీ ఖాన్ కూడా 300 మీటర్ల రైఫిల్ షూటింగ్ సీనియర్ విభాగంలో తొలిసారిగా రజత పతకం గెలిచి తన ప్రతిభను, సామర్థ్యాలను ప్రదర్శించాడు. అతను మొదటి నుండి రేనాల్డ్స్ షూటర్‌గా ఉంటూ, జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు తన అర్హతను కూడా నిరూపించుకున్నాడు. రైఫిల్ షూటింగ్‌లో పతకాలు సాధించిన నిజామాబాద్‌కు చెందిన ఈ ఇద్దరు షూటర్లు, ముహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ ముహమ్మద్ మొహతాషమ్ అలీ ఖాన్‌ల గౌరవార్థం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ సిటీ మైనారిటీ సెల్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు హమీద్ బిన్ ఘనీమ్ సయీద్ బిన్ ఘనీమ్ హాజరయ్యారు. నిజామాబాద్‌లోని అహ్మదీ బజార్‌లోని ఎవర్గ్రీన్ హోటల్ యజమాని ఆధ్వర్యంలో ఒక ఘనమైన అభినందన కార్యక్రమం నిర్వహించబడింది, ఇందులో మాజీ డి.టి.ఎం. మీర్ మజాజ్ అలీ, సెనేటర్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ నజీబ్ అలీ అడ్వకేట్, ఎం.ఏ. ఖయ్యూమ్ ఎన్.ఆర్.ఐ. పాల్గొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగ అధ్యక్షులు మహమ్మద్ నిసార్ అహ్మద్, క్లాసిక్ డా. మహమ్మద్ అబ్దుల్ ఖవి, సెనేటర్, జర్నలిస్ట్ అహ్మద్ అలీ ఖాన్, నాసిర్ బిన్ సయీద్, యా సర్ బిన్ సయీద్, తాలిబ్ బిన్ సయీద్, తల్హా బిన్ సయీద్, అహం ఎ జలీల్, కార్పొరేటర్ మీర్ ముంతాజ్ అలీలతో పాటు పెద్ద సంఖ్యలో యువత పాల్గొని, పుష్పగుచ్ఛాలను సమృద్ధిగా కురిపించి, శుభాకాంక్షలు తెలిపారు. తద్వారా నిజామాబాద్ పేరుకు కీర్తిని తెచ్చి ఒక ఆదర్శాన్ని నెలకొల్పారు.

# డ్రైవర్ నిర్లక్ష్యంతో వేపచెట్టును ఢీకొన్న లారీ

తాగి వాహనాలు నడుపుతున్నారంటూ స్థానికుల ఆందోళన.. డ్రంక్ అండ్ డ్రైవ్ పలుమాలు ఏర్పాటు చేసిన పట్టించుకునే డ్రైవర్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 5** ఇందల్వాయి: మండల కేంద్రం మీదుగా వెళ్లే ఎన్‌హెచ్-44పై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలు నడపాల్సిన అవసరం ఉంది. అయితే కొందరు డ్రైవర్లు నిర్లక్ష్యంగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారనే ఆరోపణలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌హెచ్-44పై వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వేపచెట్టును ఢీకొని బోల్తా పడింది. డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, డ్రైవర్ పరిస్థితిపై అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

**డ్రంక్ అండ్ డ్రైవ్ వాళ్లు పెద్ద బండ్ల వాళ్లను చేయాలని ప్రజల కోరిక**

హైవేపై భారీ వాహనాలు, బస్సులు, లారీలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. ఇలాంటి వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి నడిపితే ఇతర వాహనదారుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. "వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదు. డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి" అని ప్రజలు సూచిస్తున్నారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికే డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు వాటిని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పోలీసుల తనిఖీలు ముమ్మరం చేయాలి**

ఇందల్వాయి మండల కేంద్రం మీదుగా వెళ్లే ఎన్‌హెచ్-44పై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో లారీలు, బస్సుల డ్రైవర్లపై ప్రత్యేకంగా నిఘా పెట్టి మద్యం సేవ?

# తడపాకల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 05:** ఏర్గట్ల మండలం తడపాకల్ గ్రామంలో శనివారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ కార్డులను డిజిటలైజ్ చేస్తూ ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా రేషన్ అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్న నేపథ్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, జీపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ముప్కాల్ మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.

ముప్కాల్ మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ముప్కాల్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 5** భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ముప్కాల్ మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో విద్యారంగానికి విశేష సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులను ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి మండల విద్యాధికారి గంగారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ పాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులను అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని, వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం జె. రవికుమార్, కేజీబీవీ వినోద, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్, కొండ్రు నవీన్, సుంకం రవికుమార్, కనకాద్రి, అనికేసి రఘు, గంగాధర్, పి.సాయులు, విశాల్, దేవసాయం తదితరులతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్కొండ కృష్ణవేణి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**ముప్కాల్,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 05** బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కృష్టష్టమి వేడుకలో విద్యార్థిని,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణ, గోపికల వేషధారణ లు అతిథులను ఆకట్టుకునారు. పోటాపోటీగా ఉట్టి కొట్టడానికి ప్రయత్నం చేశారు. అనంతరం మధ్యన సమయం నుండి పాఠశాలలో ఉపాధ్యాయదినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగమారి పాఠాల ను బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విఘ్నేశ్వర, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, ఉపాధ్యబృందం పాల్గొనారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనకు ఆదర్శం




**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 5** విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అందుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనకు ఆదర్శం అని లిటిల్ హార్ట్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ అన్నారు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు ఒక మంచి ఉత్తమ ఉపాధ్యాయునిగా సేవలు అందించిన రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్తగా రాష్ట్రపతిగా ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఆయన పొగిడారు సమాజంలో గురువులకు సరైన గౌరవం లభించాలన్న ఉద్దేశంతో రాధాకృష్ణన్ తన పుట్టినరోజు వేడుకలను ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని సూచించినట్లు తెలిపారు ఆయన సూచన మేరకు 1962 సెప్టెంబర్ 5 నుండి ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అనంతరం పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులకు ఆయన జ్ఞాపకలను అందజేశారు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు లాబిశెట్టి మహేష్ ప్రశాంత్ గౌడ్ నరసయ్య పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# నకిలీ సర్టిఫికేట్ లు తయారు చేస్తున్న మీ సేవా నిర్వాహకుల అరెస్టు

. పోలీస్ కమీషనర్

సాయిచైతన్య






**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ) :**బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని "సహారా మీ సేవ కేంద్రం" లో నకిలీ ప్రభుత్వ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం, సీసీఎస్ సిబ్బంది, బోధన్ పోలీస్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించి ఫేక్ సర్టిఫికెట్లు, ఇద్దరిని అరెస్టు చేశారు. శనివారం నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ బోధన్ రాకాసిపేట్ పెద్ద మసీదు దగ్గర గల సహారా మీ సేవ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో మీ సేవ ఆపరేటర్ షేక్ వసీమ్ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గత రెండు సం ల నుండి మీ సేవ యజమాని మహమ్మద్ ముక్రమ్ , ఇతరులతో కలిసి తన మీ సేవ సెంటర్ వద్ద,ఇంటిదగ్గర నకిలీ మీ సేవ సర్టిఫికేట్ లు తయారు చేసి ఇస్తున్నట్లు గుర్తించారు. సర్టిఫికేట్ లపై సంబందిత రబ్బర్ స్టాంప్ లు వేసి ఒరిజినల్ సర్టిఫికేట్ ల లాగా ఇస్తున్నారు. ఒక్కో సర్టిఫికెట్ కు రూ. 5 వేల నుంచి 10 వేల వరకు వసూలు చేసేవారన్నారు. అట్టి సర్టిఫికేట్లను తీసుకున్నవారు మోసపూరితముగా ప్రభుత్వము నుండి లబ్ది పొందుటకు అట్టి నకిలీ సర్టిఫికేట్ లను ఉపయోగించినరని తెలిసినది. వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఐదు నకిలీ మీసేవ సర్టిఫికేట్ లు, ఇప్పటికే తయారు చేసి ఇచ్చిన 22 నకిలీ మీసేవ జనన ధృవీకరణ జిరాక్స్ పత్రాలు , 38 మీసేవ ఖాళీ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఒక రబ్బర్ స్టాంప్, 13 నకిలీ టీసీ, బోనఫైడ్ లు, షాదీ ముబారక్ కు సంబంధించి తయారు చేసిన నకిలీ జిరాక్స్ కాపీలు 1 , నకిలీ సర్టిఫికెట్ల తయారీకి ఉపయోగించిన హెచ్ పి ల్యాప్‌టాప్ 1 , కలర్ ప్రింటర్ 1, సెల్ ఫోన్ రెండు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల పై తగు చర్యలు తీసుకొనబడునన్నారు. దర్యాప్తులో బోధన్ పట్టణ సిఐ వెంకటనారాయణ, సీసీఎస్ సిఐ అజయ్, ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ అనిల్, గంగప్రసాద్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్సై రామ్, కానిస్టేబుల్ గంగారం, శివ కృష్ణ సీపీ అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండే రామావత్ మోహన్ నాయక్

**వ్యవసాయం చేస్తూనే ప్రజలకు అండగా.. ఇలాంటి నాయకులు మరెందరో రావాలని స్థానికుల ఆకాంక్ష**



**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి). సెప్టెంబర్. 5.** ఇందల్వాయి.మండల కేంద్రంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధికి చెందిన బంజారా సేవ సమితి జిల్లా అధ్యక్షుడు రామావత్ మోహన్ నాయక్ వ్యవసాయం చేస్తూనే ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. తన చేనులో వ్యవసాయ పనులు చేసుకుంటూ సాధారణ జీవితం కొనసాగిస్తున్న మోహన్ నాయక్.. గ్రామంలో ప్రజలకు ఏదైనా సమస్య ఎదురైతే తనకు సాధ్యమైనంత మేరకు సహాయం చేసేందుకు ముందుకు వస్తున్నారని స్థానికులు తెలిపారు.

**సమస్య అంటే నేనున్నానంటూ ముందుకు..**

ప్రజలకు సమస్యలు ఎదురైన సమయంలో "నేనున్నాను" అంటూ ముందుకు వచ్చి వారికి అండగా నిలుస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేయడం అభినందనీయమని వారు అన్నారు. ప్రజలతో మమేకమై ఉండే నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పదవులు, హోదాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయకులు మరింత మంది రావాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచే రామావత్ మోహన్ నాయక్ లాంటి నాయకులు మరెందరో ముందుకు రావాలని స్థానికులు కోరుతున్నారు.

# గడ్కోల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు సాక్స్ షూస్ పంపిణీ



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న షూస్ సాక్సులు పంపిణీ చేసిన సర్పంచ్ సంధ్ర లత శంకర్ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రోజువారి యూనిఫామ్ తో పాటు షూస్ వేసుకొని పాఠశాలకు ఆసక్తిక ఆనందం నువ్వు ఆసక్తితో ఆనందంతో హాజరై మంచిగా చదువుకోవాలని భవిష్యత్తులో మంచి ప్రయోజకులవ్వాలని మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అదే విధంగా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ విద్యార్థులకు సూచన చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం లత, సురేష్, రమేష్,పాఠశాల పి ఈటి విద్యార్థులు పాల్గొన్నారు

# తెలంగాణ ఎన్నారైల సంక్షేమ బోర్డు ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వం

ఎన్నారై విధానాలపై సమగ్ర నివేదిక సిద్ధం
త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక అందజేయనున్న ఎన్నారై అడ్వైజరీ కమిటీ
ప్రజాభవన్ లో కమిటీ ప్రాథమిక సమావేశం
పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో నిర్వహించిన పర్యటనల్లో అధ్యయనం చేసిన అంశాలపై సమగ్ర నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి త్వరలో అందజేయనుంది. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కమిటీ చైర్మన్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డా. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, కమిటీ సభ్యులు ఈరావత్రి అనిల్ తదితరులతో కలిసి ఎన్నారై బృందం సభ్యుడిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రాథమిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, మనీలా పర్యటనల్లో అధ్యయనం చేసిన ఎన్నారై విధానాలు, విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల సమస్యలు, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, ఎన్నారైలకు ప్రభుత్వం అందించాల్సిన సేవలు, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన విధివిధానాలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ పర్యటనల్లో సేకరించిన సమాచారం, సంబంధిత విధానాలపై అధ్యయనం, నిపుణులు మరియు అధికారులతో జరిగిన చర్చల ఆధారంగా కమిటీ నివేదికను రూపొందిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి అనుగుణంగా ఎన్నారై సంక్షేమ విధానాలను రూపొందించేందుకు అవసరమైన సూచనలు, సిఫారసులను నివేదికలో పొందుపరచనున్నారు. అటు కేరళ, పంజాబ్ రాష్ట్రాల్లో అమలవుతున్న విధివిధానాలను కూడా బోర్డు ఏర్పాటు లో తీసుకోనున్నారు. కమిటీ నివేదిక ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎన్నారైల సంక్షేమం కోసం ప్రత్యేక ఎన్నారై సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించనుంది. విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన తెలంగాణ ప్రజలతో పాటు గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలకు మరింత సమర్థవంతమైన పరిష్కారం చూపే విధంగా ఈ వ్యవస్థను రూపొందించే అవకాశం ఉంది. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ కార్మికులకు న్యాయ, ఆర్థిక, అత్యవసర సహాయం అందించడం, మృతదేహాల తరలింపు, ఉపాధి సంబంధిత సమస్యలు, వలస కార్మికుల రక్షణ, విదేశాల్లో చిక్కుకున్న వారి సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ తన సిఫారసుల్లో సూచించే అవకాశం ఉంది. కమిటీ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలో అందజేయడంతో పాటు, అవసరమైతే ఎన్నారై సంక్షేమానికి సంబంధించిన అంశాలపై రాష్ట్ర శాసనసభలో కూడా చర్చ జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు అమలులోకి వస్తే తెలంగాణకు చెందిన ఎన్నారైలు, ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికులకు మరింత ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు నంగి దేవేందర్,సిస్టర్ లిజి జోసెఫ్, స్వదేశ్ పరికిపండ్ల,ప్రొఫెసర్లు విజయ్ కొర్ర, జునుగురూ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఇచ్చిన జాబ్ లకు, కట్టిన ఫ్లైఓవర్లకు రిబ్బన్లు కట్ చేస్తూ 'రిబ్బన్ రెడ్డి'గా మారిన రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

ఉపాధి అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్ అందించామని గుర్తుచేశారు.

**ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2,32,328 ఉద్యోగాలకు ఆర్థికశాఖ అనుమతులు లభించగా, 2,02,735 పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేశామని తెలిపారు. అందులో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 42,652 పోస్టులకు రాత పరీక్షల ప్రక్రియ పూర్తయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే కేటీఆర్ అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన లిఖితపూర్వక సమాధానాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 31,798 పోస్టులకు 16 నోటిఫికేషన్లు ఇచ్చి, వాటి ద్వారా కేవలం 16,978 ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందన్నారు. ప్రభుత్వం చూపుతున్న 67,763 భర్తీల్లో 50,785 ఉద్యోగాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి నియామక ప్రక్రియ పూర్తి చేసినవేనని ఆరోపించారు.

**కాంగ్రెస్ హామీలపై నిలదీత**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శిస్తూ ప్రభుత్వం తీరును ప్రశాంత్‌రెడ్డి ఎండగట్టారు. కళాశాలకు వెళ్లే ప్రతి యువతికి ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీ, ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. మండలానికి ఒక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఆ హామీని కూడా విస్మరించారని విమర్శించారు.

**రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు**

గత మూడు విద్యా సంవత్సరాలుగా రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**నిరుద్యోగ భృతిపై తీవ్ర విమర్శలు**

ఉద్యోగం లేని యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ లెక్కన ఒక్కో నిరుద్యోగికి రూ.1.32 లక్షలు ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. అశోక్‌నగర్‌లో ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం దారుణమన్నారు.

**జీవో 69ను వెంటనే రద్దు చేయాలి**

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు, ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 69ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై నిర్బంధాన్ని విడనాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

**'రిబ్బన్ రెడ్డి' అంటూ ఎద్దేవా**

తెలంగాణ ప్రాజెక్టులు, వ్యవసాయం, విద్యుత్ రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నిరంతర విద్యుత్ అందగా, ప్రస్తుతం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి పాలన చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సాగుతోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లకు రిబ్బన్లు కట్ చేయడం తప్ప కొత్తగా చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. అందుకే రేవంత్‌రెడ్డికి 'రిబ్బన్ రెడ్డి' అనే పేరు సరిపోతుందని వ్యాఖ్యానించారు.

**యువత ఏకగ్రీవంగా కీలక తీర్మానాలు**

సదస్సులో వేలాది మంది విద్యార్థులు, యువత ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఏకగ్రీవంగా ఆమోదించారు. మూడేళ్ల కాలానికి 6 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని, అధికారిక జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. నిరుద్యోగ భృతి బకాయిలు చెల్లించాలని, ప్రైవేట్ సంస్థల్లో స్థానిక యువతకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. యూత్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కోరారు. విద్యార్థినులకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు అందించాలని, రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని తీర్మానించారు. బాసర తరహాలో మరో నాలుగు ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేయడంతో పాటు విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**జెన్-జీ యువత ఆగ్రహాన్ని తక్కువ అంచనా వేయొద్దు**

జెన్-జీ యువత ఆగ్రహాన్ని రేవంత్ ప్రభుత్వం తక్కువ అంచనా వేయవద్దని ప్రశాంత్‌రెడ్డి హెచ్చరించారు. యువత డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో యువతే ఏకమై రేవంత్‌రెడ్డికి రాజకీయ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపడం ఖాయమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

# 7న టీఎన్జీవో భవన్ లో చలో హైదరాబాద్ సన్నాహక సమావేశం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు,కార్మికులు,పెన్షనర్లు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈ నెల 7న సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ పిలుపునిచ్చారు. టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్ నందు నిర్వహించబోయే మహాధర్నా -చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయుట కొరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ టీఎన్జీవో భవన్ లో సన్నాక సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, భాగస్వామ్య సంఘాల ముఖ్య నాయకులు విచ్చేస్తున్నందున జిల్లా నాయకులు, అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కో కన్వీనర్ శంకర్, కో చైర్మన్ రమేష్, ప్రవీణ్ కుమార్, ధర్మేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాకీ అకాడమీకి తూంపల్లి పాఠశాల విద్యార్థినిల ఎంపిక




**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలంలోని తూం పల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిను లు బాదావత్ అఖిల, బాదావత్ పల్లవి,లు ప్రతిష్టాత్మకమైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆఖియా కావడానికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సడక్ నగేష్ తెలిపారు హైదరాబాదులోని గచ్చిబౌలిలో స్పోర్ట్ ఆఫ్ ఇండియా సెంటర్లో మీరు త్వరలో ఉచిత వసతితో కూడిన హాకీ ప్రత్యేక శిక్షణ పొందనున్నారు గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ క్రీడ అకాడమీకి ఎంపిక కావడం వల్ల గ్రామ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి అకాడమీకి ఎంపికైన అఖిల, పల్లవిలను సిరికొండ మండల విద్యాధికారి రాములు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు అలాగే గ్రామ సర్పంచ్ రాజేందర్ ఉప సర్పంచ్ శ్రీకాంత్ ఏ ఏ పీ ఎస్ చైర్మన్ లత, నిజామాబాద్ జిల్లాకి అసోసియేషన్ ప్రెసిడెంట్ విశాఖ గంగారెడ్డి, సెక్రటరీ ఎస్ రమణ క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో వీరు మరింత ఉన్నంత స్థాయికి ఎదిగి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# మోర్తాడ్ శిశుమందిర్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పూర్వ ఆచార్యులకు ఘన సన్మానం



**ప్రజాజ్యోతి, మోర్తాడ్, సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోర్తాడ్ మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ ఆచార్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంద్రాల బాలరాజు హాజరయ్యారు. పూర్వ ఉపాధ్యాయులు పొల్కరి ఆనంద్ ఆచార్యులు, రమణయ్య ఆచార్యులు, గట్టు గంగాధర్‌ను పాఠశాల యాజమాన్యం, ఆచార్యులు, మాతాజీలు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. సరస్వతి శిశుమందిర్‌లో విద్యతో పాటు సభ్యత, సంస్కారం, క్రమశిక్షణ, దైవభక్తి వంటి విలువలను బోధిస్తారని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. తమను గుర్తించి సన్మానించిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# యోగ దారణ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...



**ప్రజా జ్యోతి. బోధన్ సెప్టెంబర్ 05..** యోగ దారణ ఫౌండేషన్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో దాదాపు 1000మంది భక్తులు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ ఉత్సవంలో ఎంతో మంది చిన్నారులు మహిళలు కూచిపూడి కోలాటం నృత్యాలు ప్రదర్శించారు. ఉట్టిగొట్టే కార్యక్రమంలో చిన్నారులు మహిళలు పురుషులు 6000 మొదటి బహుమతిగా 4000 రెండో బహుమతిగా 2000 మూడో బహుమతిగా గెల్చుకున్నారు.

# ముప్కాల్ కేజీబీవీ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



**ముప్కాల్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 5** ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినులు లిటిల్ టీచర్స్ గా వ్యవహరించి పాఠాలు బోధించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి. వినోద, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు అందరూ పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది

-మొదటిపేజీ తరువాయి

కొంత సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో కేసీఆర్ వేచి చూశారని, అయితే ప్రజా సమస్యలు తీవ్రమవుతుండ టంతో పోరాట బాట పట్టక తప్పలేదన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగుల తరఫున బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ వంటి హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిరుద్యోగ యువతకు వెంటనే స్పష్టమైన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు నేడు కాంగ్రెస్ పాలనతో పోల్చి చూస్తున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలు, పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,సత్య ప్రకాష్, సుజిత్ సింగ్,నవీద్ ఇక్బాల్,జగత్ రెడ్డిలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను కించపరిస్తే సహించేది లేదు.



**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 5 కోటగిరి.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనను కించపరిచే విధంగా మాట్లాడిన హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాల మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకుడు మిర్జాపురం సాయన్న మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అంబేద్కర్ మేధాశక్తిని, ఆయన ఆలోచన విధానాన్ని పొగుడుతుంటే ఈ దేశంలో పుట్టినటువంటి ఈ హమారా ప్రసాద్ ఆయనను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ పై పుస్తకం రాస్తున్నట్టు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అటువంటి పుస్తకాన్ని ఈ తెలంగాణ ప్రభుత్వం నిషేధించాలని కోరారు. అంబేద్కర్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి రాజ్యాంగం కల్పించిన అవకాశాలు కీలకం నిలిచాయని, నేడు తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న అనేక హక్కులకు అంబేద్కర్ రాజ్యాంగమే పునాది అని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసి కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి వాక్యాలకు వెనుక నుంచి ప్రోత్సాహం అందిస్తున్న వారిని కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తదునానంతరము కోటగిరి పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగినది. తన వెంట ఉమ్మడి మండలాల మాల సంఘం నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలను నృత్యాలు పాడిన పాటలను తిలకించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులు, స్నేహ సొసైటీలో ఉపాధ్యాయ విధులు నిర్వర్తిస్తున్న వారిని శాలువలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ దివ్యాంగ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో తెలియని దివ్యాంగ విద్యార్థులకు చదువు చెప్పడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన స్నేహ సొసైటీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మొదట ఇక్కడి మానసిక, అంద దివ్యాంగ విద్యార్థులను చూసినప్పుడు ఎలా తట్టుకోగలను వీరికి ఏ విధంగా చదువు చెప్పగలను అనే ఆలోచన వచ్చినప్పటికీ కూడా పాఠశాల ప్రిన్సిపాల్, నిర్వాహకుల ప్రోత్సాహంతో చెప్తూ ముందుకు సాగడం సంతోషకర మన్నారు. అలాగే ఆయా ప్రభుత్వ పాఠశాలల నుండి విచ్చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని రకాలుగా శారీరకంగా మానసికంగా బాగుండి ఆర్థిక పరంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం అన్ని ఉన్నప్పటికీ కూడాను సాధారణ విద్యార్థులను ఏ విధంగా చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పేందుకు ఎంతో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాంటిది స్నేహ సొసైటీలో ఉన్న దివ్యాంగ విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో, చదువుతోపాటు పాటలు పాడడం, నృత్యాలు చేయడం, ఇతరత్రా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. భగవంతుడు శరీరానికి లోపం ఇచ్చి ఉండొచ్చు గాని వారిలో మేధోసంపత్తి అనేది చాలా దాగి ఉందని స్పష్టం చేశారు. అలాంటి మేధో సంపత్తిని స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రోత్సాహం అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను, స్నేహ సొసైటీ ఉపాధ్యాయులను స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతిలను ఘనంగా శాలువలతో సన్మానించారు. అలాగే దివ్యంగా మానసిక విద్యార్థులు తమ గురువైన స్నేహ సొసైటీ కార్యదర్శిని, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటంతో ఘనంగా సన్మానించారు.

# ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్

**హైదరాబాద్ :** ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అర్థాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ అమలు కాకపోయినా, డీఏలు ఇవ్వకపోయినా ఓర్పుతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని కొనియాడారు. బడినే సర్వస్వంగా భావించి కొవ్వొత్తిలా కరిగిన రిటైర్డ్ టీచర్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మలిసంధ్యలో ఆఫీసుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరగడం అత్యంత విచారకరమన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల కనీస సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గురువులకు ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి, వారి సమస్యలను పరిష్కరించడం అనే ప్రాథమిక పాఠాన్ని నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఆ ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

ఉపాధ్యాయులకు చంద్రబాబు శుభాకాంక్షలు.. సర్వేపల్లి జీవితం ఆదర్శనీయం

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం.

**జ్యోయలుక్కాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.**




**ఎడపల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ జ్యోయలుక్కాస్ నిజామాబాద్ బృందం ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్తి హాజరయ్యారు. వారితో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులను జ్యోయలుక్కాస్ నిజామాబాద్ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా విద్యకు, జ్ఞానానికి, సమాజ అభివృద్ధికి గౌరవం ఇచ్చినట్లేనని జ్యోయలుక్కాస్ నిజామాబాద్ బృందం పేర్కొంది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ వంతుగా గురువులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.

కార్యక్రమంలో జ్యోయలుక్కాస్ నిజామాబాద్ బృందం సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్యార్థుల ఆగ్రహం.

**విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్వీ నిరసన.**

**ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్వీ నాయకులు, విద్యార్థులు.**






**ఎడపల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 1000 రోజుల పాలనలో విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు నిరసన ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి అయేషా ఫాతిమా అమెర్తో పాటు బీఆర్ఎస్వీ కన్వీనర్ వడ్ల సతీష్‌చారి, బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. బోధన్ పట్టణంలో నిర్వహించిన ఈ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం నాయకులు ఆర్డీవోను కలిసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, విద్యార్థుల సమస్యలు, ఉపాధ్యాయుల కొరత తదితర అంశాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, కౌన్సిలర్లు మోబీన్, అశోక్, అజర్, లక్ష్మితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

**పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ**

**మహబూబ్ నగర్ :** విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు. కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

**వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు**

**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాడిపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం.



**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 5 కోటగిరి.** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కె. పోశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బాన్సువాడ ఇంచార్జ్ సోంపూర్ పోచిరాం మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచీర మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై ఇప్పటివరకు దేశద్రోహం కేసు ఎందుకు నమోదు చేయలేదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. తమ సమస్యలపై ధర్నాలు చేస్తే కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని అలాంటప్పుడు మహానుభావుడైన రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ పై అభ్యంతర వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే దేశ పాలన సాగుతోందని, రాజ్యాంగం కల్పించిన హక్కుల కారణంగానే దేశంలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. హమార ప్రసాదు వాక్యాల వెనుక అతని వెనక ఉండి నడిపించే వారిని గుర్తించి వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళితుల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు, వార్డ్ మెంబర్ లాలయ్య, యూత్ అధ్యక్షుడు దినేష్, నాయకులు కన్నం శ్రీనివాస్, పేగులాలయ, కె. సాయిలు, పోశెట్టి, కే.అబ్బయ్య, ఎడ్ల సాయిలు, ఎడ్ల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్య



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 5** కుటుంబ సమస్యల కారణంగా పడగల లక్ష్మి అనే మహిళ మంగళవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయింది. అనంతరం ముప్కాల్ గ్రామ శివారులో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు అక్కడికి చేరుకున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# రెంజల్ మండలంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం..

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**రెంజల్, సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి ):** భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని రెంజల్ మండలంలోఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో విద్యారంగానికి విశేష సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులను ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి కట్టా ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారణాసి కమలాకర్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులను అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని, వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తదితరులతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్

**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక భద్రతను పూర్తిగా ఉపసంహరించుకుంది. మంత్రివర్గం నుంచి ఆమెను తొలగించిన మరుసటి రోజే ఈ చర్యలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి హోదాలో ఆమెకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ పరిధిలోని ప్రత్యేక గన్‌మన్లను ప్రభుత్వం తక్షణమే వెనక్కి పిలిపించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే ఆమె భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను రద్దు చేస్తూ అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో ఆమె అధికారిక కాన్వాయ్, ఎస్కార్ట్ భద్రత పూర్తిగా నిలిచిపోయాయి. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఒక వ్యక్తి మంత్రి పదవిలో లేనప్పుడు, వారికి కేటాయించిన ప్రత్యేక భద్రతను ఉపసంహరించడం సాధారణ ప్రక్రియ అని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, మంత్రి పదవి నుంచి తొలగించిన వెంటనే ఇంత వేగంగా భద్రతను వెనక్కి

## 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మించాలని

# ప్రపంచవ్యాప్త సంకల్పం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ థామస్**

**వనపర్తి. :** బాల్య వివాహాలకు వ్యతిరేకంగా 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' నేతృత్వంలోని ప్రచారాన్ని ఐక్యరాజ్యసమితి చారిత్రాత్మక గ్లోబల్ డే ప్రకటనతో గుర్తించింది. వనపర్తిలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయి ఉద్యమాన్ని నడిపిస్తున్నరూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి, నవంబర్ 27వ తేదీని 'బాల్య, బాల్య దశలో జరిగే మరియు బలవంతపు వివాహాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం'గా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతించింది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు మరియు యంత్రాంగాలతో కలిసి పనిచేస్తున్న భారతదేశపు అతిపెద్ద స్వచ్ఛంద సంస్థల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి నెట్వర్క్ అయిన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' (ఏఖీఅ) యొక్క అసాధారణ కృషికి ఈ ప్రకటన ఒక అంతర్జాతీయ గుర్తింపు అని ఆ సంస్థ పేర్కొంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఒక ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రకటించాలని ఏళ్ల తరబడి కృషి చేస్తున్న ఏఖీఅకి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి ఒక భాగస్వామిగా ఉంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి డైరెక్టర్ చిన్నమ్మ థామస్ గారు ఇలా అన్నారు: "భారతదేశం నుండి వినిపించిన గళం నేడు ఒక ప్రపంచ స్థాయి సంకల్పంగా మారింది. మన కృషికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఎంతో గర్వకారణం. బాల్య వివాహాల నిర్మూలన కోసం ఒక అంతర్జాతీయ దినాన్ని పాటించేందుకు ఐక్యరాజ్యసమితి నవంబర్ 27వ తేదీని ఎంపిక చేసుకోవడం కూడా భారతదేశానికి ఎంతో గర్వకారణమైన విషయం. సరిగ్గా ఇదే రోజున (2024లో), భారత ప్రభుత్వం ఏఖీఅ భాగస్వాములతో కలిసి 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' (బాల్య వివాహ రహిత భారత్) ప్రచారాన్ని ప్రారంభించింది. అయితే, ఇది కేవలం సంబరాలు చేసుకుని ఆగిపోయే సమయం కాదు." ఈ ప్రపంచవ్యాప్త నిబద్ధతను క్షేత్రస్థాయిలో ఆచరణలోకి తీసుకురావడమే ఇప్పుడున్న అసలైన సవాలు అని వారు పేర్కొన్నారు. "మా జిల్లాలోని ఏదో ఒక గ్రామంలో కనీసం ఒక్క బిడ్డ అయినా బాల్య వివాహ ముప్పులో ఉన్నంత కాలం, మా పోరాటం అసంపూర్ణంగానే ఉంటుంది. కేవలం చట్టాల ద్వారా మాత్రమే బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టలేమని మాకు తెలుసు. అందుకే మేము పాఠశాలలు, పంచాయతీలు మరియు గ్రామాల్లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలను చేపట్టాము. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేసేలా ప్రజలను ప్రోత్సహించాము, బాల్య వివాహ ముప్పు ఉన్న ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానించాము, అలాగే బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేశాము." రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి సంస్థ చట్టపరమైన చర్యల ద్వారా వనపర్తిలో బాల్య వివాహాలను అడ్డుకుంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (ఏఖీఅ) వ్యవస్థాపకుడు భువన్ రిభు, బాల్య వివాహాలను అంతం చేయడానికి ఒక ప్రత్యేక ప్రపంచ దినోత్సవం కోసం అంతర్జాతీయ పిలుపును ప్రారంభించారు. మార్చి 2026లో, ఐక్యరాజ్యసమితిలో తన ప్రసంగంలో, ఆఫ్రికా దేశమైన సియెర్రా లియోన్ ప్రథమ మహిళ డాక్టర్ ఫాతిమా మాదా బయోతో సహా అంతర్జాతీయ




నాయకుల సమక్షంలో, భువన్ రిభు ఐక్యరాజ్యసమితి తీర్మానం కోసం చేసిన పిలుపును పునరుద్ఘాటించారు. ఆమె కూడా ఈ చొరవకు మద్దతు తెలిపారు. తదనంతరం, భారతదేశంతో సహా సుమారు 67 దేశాల మద్దతుతో సియెర్రా లియోన్, బాల్య వివాహాలను అంతం చేయడానికి అంకితమైన ప్రపంచ దినోత్సవంగా నవంబర్ 27ని ప్రకటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి ఒక తీర్మానాన్ని సమర్పించడం ద్వారా ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించింది. సెప్టెంబర్ 4న, ఐక్యరాజ్యసమితి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఏఖీఅ అనేది పిల్లల రక్షణకు సంబంధించిన ప్రపంచంలోని అతిపెద్ద నెట్వర్క్లలో ఒకటి. తన 'బాల్య వివాహ రహిత ప్రపంచం' (అప్త్రతిశ్రీట ఓజీతీతీతిజీణవ ఈతీవవ చినీతీశ్రీట) ప్రచారంలో భాగంగా, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఒక ప్రపంచవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించడానికి ఏఖీఅ కృషి చేస్తోంది. భారతదేశంలో, ఏఖీఅ భాగస్వామ్య సంస్థలు అనేక రాష్ట్రాలు మరియు 782 జిల్లాలలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ, ఈ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాలకు మరియు దుర్బల సమూహాలకు తీసుకువెళుతున్నాయి. బాల్య వివాహాలను నిరోధించేందుకు, ఏఖీఅ భాగస్వామ్య సంస్థలు ప్రభుత్వం మరియు చట్ట అమలు సంస్థలతో కలిసి స్థానిక సమాజాలు, పాఠశాలలు, పంచాయతీలు, గిరిజన మరియు అట్టడుగు వర్గాలు, మహిళలు, పోలీసు సిబ్బంది, మత పెద్దలు మరియు రాజకీయ ప్రతినిధులను సమీకరించాయి. ఏఖీఅ తెలిపిన వివరాల ప్రకారం, ఈ సమిష్టి కృషి ఫలితంగా భారతదేశంలో 5,50,000కు పైగా బాల్య వివాహాలను నివారించడం మరియు లక్షలాది మందితో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞలు చేయించడం సాధ్యమైంది. తాజా జాతీయ గణాంకాలు కూడా బాల్య వివాహాల తగ్గుదలను సూచిస్తున్నాయి. 2019-21 నాటి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఔఈఉఊ-5) ప్రకారం, 20-24 ఏళ్ల వయస్సు గల మహిళల్లో 23.3% మందికి 18 ఏళ్లు నిండకముందే వివాహం జరిగింది; కాగా, ఔఈఉఊ-6 (2023-24)లో ఈ శాతం 20.1%గా నమోదైంది. 2026 నాటికి బాల్య వివాహాల రేటును 10% తగ్గించాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలలో కొనసాగుతున్న ప్రయత్నాల ఫలితంగా, 2026 చివరి నాటికి భారతదేశంలో బాల్య వివాహాల రేటు 15% కంటే తక్కువకు పడిపోతుందని అంచనా. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే ప్రపంచవ్యాప్త సంకల్పం, 'సుస్థిర అభివృద్ధి లక్ష్యం 5' (లింగ సమానత్వం)లోని 'లక్ష్యం 5.3'కి అనుగుణంగా ఉంది; ఈ లక్ష్యం బాల్య వివాహాలు, చిన్న వయసులో జరిగే వివాహాలు మరియు బలవంతపు వివాహాలతో సహా అన్ని హానికరమైన ఆచారాలను నిర్మూలించాలని పిలుపునిస్తుంది.

# వ్యాపారాలు జోరందుకున్నా ఎస్జీఎస్టీ ఎందుకు పడిపోయింది

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం మారిన తర్వాత పరిశ్రమలు వస్తున్నాయని, నిర్మాణ రంగానికి ఊపొచ్చిందని, వ్యాపార లావాదేవీలు క్రమంగా పుంజుకుంటున్నాయని అధికార వర్గాలు చెబుతున్న తరుణంలో.. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ , కేంద్ర జీఎస్టీ పోర్టల్ విడుదల చేసిన తాజా గణాంకాలు ప్రభుత్వానికి ఊహించని షాక్ ఇచ్చాయి. 2025-26 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసికం ఏప్రిల్-జూన్లో రాష్ట్ర సొంత వస్తు సేవల పన్ను రాబడి ఏకంగా మైనస్ 7 శాతం క్షీణించింది. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం గతేడాది కంటే పెరగాల్సింది పోయి, ఏకంగా నెగెటివ్ గ్రోత్లోకి జారిపోవడం ఆర్థిక నిపుణులను, ప్రభుత్వ వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. మార్కెట్లో కనిపిస్తున్న సందడికి, ప్రభుత్వ ఖజానాకు చేరే నికర రాబడికి మధ్య ఎందుకు ఇంత భారీ అంతరం ఏర్పడిందనేదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న. ఒకవైపు నిర్మాణ పనులు వేగం పుంజుకోవడం, ఇసుక పాలసీ మార్పులు, వ్యాపారాల్లో కొనుగోళ్లు మెరుగైనట్లు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నప్పటికీ.. పన్నుల లెక్కల్లో ఆ గ్రోత్ కనిపించకపోవడం వెనుక ప్రధానంగా సాంకేతిక, ప్రక్రియపరమైన లొసుగులు ఉన్నాయని చెబుతున్నారు. వ్యాపారాలు జరిగినంత మాత్రాన పన్నులు వెంటనే ప్రభుత్వ ఖాతాలోకి జమ కావు. ముఖ్యంగా వర్తకులు గతంలో నిలిచిపోయిన పెద్దమొత్తం ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసుకోవడం వల్ల ప్రస్తుత త్రైమాసికంలో చెల్లించాల్సిన నికర నగదు పన్ను నామమాత్రంగా మారిపోయింది. మరో ప్రధాన కారణం ఐజీఎస్టీ సెటిల్మెంట్లలో జరిగిన తీవ్రమైన జాప్యం. ఏపీ ప్రధానంగా ఇతర రాష్ట్రాల నుంచి సరుకులను ఎక్కువగా దిగుమతి చేసుకునే వినియోగ ఆధారిత రాష్ట్రం. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వస్తువులపై కేంద్రం వసూలు చేసే ఐజీఎస్టీ నిధులను రాష్ట్రాలకు క్రమం తప్పకుండా సెటిల్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ తొలి త్రైమాసికంలో కేంద్రం




నుంచి రాష్ట్రానికి రావాల్సిన ఐజీఎస్టీ సెటిల్మెంట్లు సమయానికి కాగ్ ఖాతాల్లో సర్దుబాటు కాకపోవడం వల్ల, కాగితాలపై రాష్ట్ర సొంత ఎస్జీఎస్టీ వసూళ్లు తక్కువగా రికార్డయ్యాయి. వస్తువుల వినియోగం పెరిగినా, కేంద్ర సెటిల్మెంట్లలో జాప్యం జరిగితే ఆ ప్రభావం నేరుగా రాష్ట్ర లెక్కల్లో పతనంగా కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఈ తేడా మరింత స్పష్టంగా, ఆందోళనకరంగా బయటపడుతోంది. పక్కనే ఉన్న తెలంగాణలో తొలి త్రైమాసికంలో ఎస్జీఎస్టీ వృద్ధి ఏకంగా ప్లస్ 16 శాతంగా నమోదు కాగా, కర్ణాటక , కేరళ , మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు రెండంకెల స్థాయిలో పన్ను రాబడిని పెంచుకున్నాయి. ఒకే దేశం, ఒకే రకమైన జీఎస్టీ చట్టాలు ఉన్నప్పటికీ తమిళనాడు , రాజస్థాన్ , ఒడిశాలతో పాటు ఏపీ కూడా మైనస్ గ్రోత్లోకి పడిపోవడం చూస్తే.. ఇతర రాష్ట్రాలు తమ తయారీ, సేవా రంగాల నుంచి నగదు రూపేణా పన్ను రాబడిని రాబట్టుకుంటున్న వేళ, ఏపీ మాత్రం పన్ను వసూళ్ల వ్యవస్థలో లీకేజీలు, రిటర్న్ పరిశీలనలో వెనుకబడిపోయిందని స్పష్టమవుతోంది. దీనికి తోడు క్షేత్రస్థాయిలో వ్యాపారాలు జరుగుతున్నా.. అవి పన్ను నెట్వర్క్లోకి పూర్తిగా రాని అసంఘటిత లావాదేవీలుగానే మిగిలిపోతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. రిటైల్ మార్కెట్లో చాలావరకు బిల్లులు లేకుండా జరిగే అమ్మకాలు, చెక్పోస్టులు లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పన్ను ఎగవేసి వచ్చే అక్రమ సరుకు రవాణాను కట్టడి చేయడంలో వాణిజ్య పన్నుల శాఖ తగినంత దూకుడు ప్రదర్శించలేకపోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు, పెట్టుబడుల ఒప్పందాలు చేసుకుంటున్నప్పటికీ, అవి పూర్తిస్థాయిలో ఉత్పత్తి దశకు వచ్చి పన్నులు సమకూరేందుకు కొంత సమయం పడుతుందన్నది వాస్తవమే అయినా, ఇప్పటికే ఉన్న మార్కెట్ నుంచి రావాల్సిన పన్నులు జారిపోవడం యంత్రాంగ లోపమేనని చెప్పాలి. ఈ మైనస్ 7 శాతం పతనం రాబోయే బడ్జెట్ నిర్వహణపై, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై తీవ్ర ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉంది. ఉచిత పథకాలు, సూపర్ సిక్స్ హామీలకు వేల కోట్ల రూపాయల నిధులు అవసరమైన ప్రస్తుత పరిస్థితుల్లో.. సొంత పన్నుల రాబడే పడిపోతే అప్పులపై ఆధారపడటం మినహా మరో దారి ఉండదు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఐటీసీ క్లెయిమ్లపై క్షేత్రస్థాయి ఆడిటింగ్ నిర్వహించడం, ఐజీఎస్టీ సెటిల్మెంట్లను కేంద్రంతో సమన్వయం చేసుకుని త్వరితగతిన తెచ్చుకోవడం, జీఎస్టీ ఎగవేతలపై నిఘా పెంచడం వంటి చర్యలు చేపట్టకపోతే ఖజానా మరింతగా లోటులోకి జారుకోవడం ఖాయమన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## బీఆర్ ఎస్ భవన్ గేటు కూడా తొక్కనివ్వం

**నల్గొండ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆమె బీఆర్ఎస్ లో చేరుతారని ఓవైపు, బీజేపీలో చేరుతారని మరోవైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖ కాంగ్రెస్ను వీడి బీఆర్ఎస్లో చేరవచ్చనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొండా సురేఖను బీఆర్ఎస్లోకి రానిచ్చే ప్రసక్తే లేదని, ఆమెను ఆఖరికి తెలంగాణ భవన్ గేటును కూడా తాకనివ్వబోమని తేల్చిచెప్పారు. పార్టీని వీడి అధికార కాంగ్రెస్లోకి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకోబోమని.. వారిలో ఒకరిద్దరికి తప్ప మిగతా ఎవరికీ గులాబీ తలుపులు తెరిచేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో, కాంగ్రెస్ నుంచి ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారంటూ ఆయన సరికొత్త బాంబు పేల్చారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కూడా జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజగోపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నా ఆయనను బీఆర్ఎస్లోకి తీసుకోమని చెప్పారు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనకు మంత్రి పదవి కట్టబెడితే అది పూర్తిగా డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని సంచలన ఆరోపణలు చేశారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన ఆయన... రాబోయే శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, ముఖ్యంగా 22ఏ భూముల స్కామ్ను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పక్కా వ్యూహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## గోదావరిలోకి దూకిన కుటుంబం

**రాజమండ్రి :** మరో కుటుంబం గోదావరిలో దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఇటీవల ఏఈ నూకరాజు కుటుంబం గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే మరో విషాదం చోటుచేసుకుంది. భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలతో కలిసి గోదావరి నదిలోకి దూకారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని యలమంచిలి మండలం చించినాడ బ్రిడ్జి వద్ద ఓ కుటుంబం గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపుతోంది. కుటుంబం గోదావరి నదిలోకి దూకినట్లు గమనించిన వెంటనే అక్కడే ఉన్న జాలర్లు వివాహితను కాపాడారు. ఆమె భర్తతో పాటు ఇద్దరు పిల్లల కోసం గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్యాయత్నం చేసినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆత్మహత్యకు యత్నించింది తణుకుకు చెందిన నంబూరి శ్రీనివాస్ కుటుంబం. శనివారం (సెప్టెంబర్ 5న) ఉదయం యలమంచిలి మండలంలోని చించినాడ బ్రిడ్జి వద్దకు వచ్చింది. ఆపై భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలతో కలిసి ఒక్కసారిగా పైనుంచి గోదావరి నదిలోకి దూకింది. ఇది గమనించిన జాలర్లు శ్రీనివాస్ భార్య పద్మినిని రక్షించారు. శ్రీనివాస్తో పాటు కొడుకు వెంకటేశ్వర్, కుమార్తె నిత్యశ్రీ గల్లంతయ్యారు. జాలర్లు రక్షించిన తరువాత పద్మినిని చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

## ఇన్ స్టాలో పరిచయం... తర్వాత కిడ్నాప్

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్లో తీవ్ర కలకలం రేపిన గుంటూరు టెన్త్ క్లాస్ విద్యార్థిని కిడ్నాప్ కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. దమ్ముంటే తనను పట్టుకోవాలని ఛాలెంజ్ చేసిన నిందితుడ్ని పోలీసులు హర్యానాలో అరెస్ట్ చేశారు. నిందితుడైన పర్చూరుకు చెందిన షేక్ జాన్ సైదా (28)ను హర్యానాలోని కర్నాల్ నగరంలో ఒక హోటల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాయమాటలు చెప్పి మైనర్ బాలికను తీసుకెళ్లడమే కాకుండా, పోలీసుల కళ్లుగప్పి దాదాపు 3 నెలలుగా పలు రాష్ట్రాలు మారుతూ తిరుగుతున్న నిందితుడిని ప్రత్యేక విచారణ బృందం (సిట్) అరెస్ట్ చేసి ఏపీకి తీసుకొస్తుంది. గుంటూరు నగరంలోని ఒక ప్రైవేట్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల బాలికకు కొన్నాళ్ల కిందట ఇన్స్టాగ్రామ్ వేదికగా షేక్ జాన్ సైదా పరిచయమయ్యాడు. కొంచెం డబ్బున్న కుటుంబానికి చెందిన ఆ బాలికను ప్రేమిస్తున్నానంటూ మాయమాటలు చెప్పి బురిడీ కొట్టించాడు. ఈ క్రమంలో జూన్ 9న ట్యూషన్కు వెళ్లి వచ్చిన బాలిక, తల్లిదండ్రులు నడుపుతున్న షాప్ వద్దకు వెళ్తున్నానని అమ్మమ్మతో చెప్పి ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఎవరూ చూడకుండా ఇంటి నుంచి భారీగా బంగారం, నగదు తీసుకుని బయటకు వచ్చింది. అనంతరం జాన్ సైదా ఆమెను బైక్పై తీసుకెళ్లిపోయాడు. ఎంతకీ కుమార్తె తిరిగిరాకపోవడంతో జూన్ 10న బాధితురాలి తండ్రి పట్టాభిపురం పోలీసులకు కుమార్తె మిస్సింగ్ పై ఫిర్యాదు చేశారు. కేసులో ఎలాంటి పురోగతి లేకపోవడంతో బాలిక తండ్రి ఏపీ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల పనితీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దాంతో రాష్ట్ర డీజీపీ హరీశ్ గుప్తా ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెంటనే ప్రత్యేక సిట్ బృందాన్ని రంగంలోకి దించారు. మొదట నమోదు చేసిన అదృశ్యం కేసును కిడ్నాప్ కేసుగా మార్చి దర్యాప్తు ముమ్మరం చేశారు. బాధితురాలు తెచ్చిన నగదు, నగలు నిందితుడికి ఆసరాగా మారాయి. దాంతో పట్టుబడకుండా ఉండేందుకు ఆన్లైన్ లావాదేవీలను పూర్తిగా నిలిపివేసి, దాదాపు 10కి పైగా సిమ్ కార్డులు, సెల్ఫోన్లు మారుస్తూ నగదు రూపంలోనే చెల్లింపులు చేశాడు. పర్చూరు, నెల్లూరు, తమిళనాడులోని కోయంబత్తూర్, కేరళలోని పాలక్కాడ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో స్థావరాలు మారుస్తూ తిరిగాడు. ఐపీ అడ్రస్ ఆధారంగా పోలీసులు వెళ్లేసరికి అక్కడి నుంచి పారిపోయేవాడు. అంతేకాకుండా, చేతనైతే నన్ను పట్టుకోండి అని బాలిక తల్లిదండ్రుల సోషల్ మీడియా అకౌంట్కు మెసేజ్లు పంపి సవాల్ విసిరాడు. సోషల్ మీడియా కాల్స్, ఐపీ అడ్రస్లు, లాడ్జీల సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని నిశితంగా పరిశీలించిన సిట్ బృందం చివరికి హర్యానాలోని కర్నాల్లో అతడి ఆచూకీ కనుగొంది. అక్కడ దాక్కున్న నిందితుడిని అరెస్ట్ చేసి, బాలికను సురక్షితంగా స్వాధీనం చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సోషల్ మీడియాలో ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయవద్దని గుంటూరు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ..

### భారత్పై పాక్ కొత్త ఉగ్ర వ్యూహం

**న్యూఢిల్లీ :** ారత్పై ఉగ్రవాద వ్యూహాన్ని పాకిస్థాన్ మార్చుకుంటున్నట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. నేరుగా పాక్ సంబంధాలు బయటపడకుండా కొత్త పద్ధతులను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నాయి. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద వ్యూహాన్ని పాకిస్థాన్ పూర్తిగా మార్చినట్లు అధికారులు తెలిపారు. పాక్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థల పాత ఉగ్ర మాన్యువల్స్ను వాడటం తగ్గించినట్లు సమాచారం. ఇవి భారత దర్యాప్తు సంస్థలకు బాగా పరిచయం కావడంతో దాడుల వెనుక పాక్ సంబంధాలను గుర్తించడం సులభమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు అల్ఖైదా, ఇస్లామిక్ స్టేట్ పేరుతో ఉన్న మార్గదర్శకాలను విదేశాల్లోని హ్యాండ్లర్లు ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ఇస్లామాబాద్, కరాచీ, రావల్పిండి నుంచి ఆదేశాలు వచ్చేవని చెప్పారు. ప్రస్తుతం సిరియా, ఇరాక్ వంటి ప్రాంతాల నుంచి హ్యాండ్లర్లు పనిచేస్తున్నట్లు తెలిపారు. భారత్లోని యువతను నేరుగా సంప్రదించకుండా సోషల్ మీడియా ద్వారా లక్ష్యంగా చేసుకుంటున్నారని అధికారులు వివరించారు. ముందుగా వ్యక్తుల ప్రొఫైల్స్ను గుర్తిస్తారు. ఆ తర్వాత పరిచయం పెంచుకొని నియామకం, మత ఛాందసవాదం వైపు మళ్లించడం, దాడులకు ప్రణాళిక రూపొందించడం జరుగుతున్నట్లు తెలిపారు.

### 'లోన్ వుల్ఫ్' దాడులపై దృష్టి

ఇలాంటి నెట్వర్క్ల ద్వారా 'లోన్ వుల్ఫ్' దాడులను ప్రోత్సహించాలని పాక్ ప్రయత్నిస్తున్నట్లు అధికారులు చెప్పారు. వీటికి పెద్ద మొత్తంలో డబ్బు, భారీ మాడ్యూల్స్ అవసరం ఉండవు. ఆన్లైన్లో ప్రభావితమైన వ్యక్తులు సొంతంగా దాడులకు పాల్పడే అవకాశం ఉంటుంది. దీంతో దాడి వెనుక అసలు కుట్రదారులను గుర్తించడం దర్యాప్తు సంస్థలకు కష్టమవుతుంది. పాక్ ఇలా వ్యూహం మార్చుకోవడానికి 'ఆపరేషన్ సిందూర్' ప్రధాన కారణమని అధికారులు తెలిపారు. మరోసారి అలాంటి ఆపరేషన్ను ఎదుర్కొనే పరిస్థితి పాకిస్థాన్కు లేదని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పాక్ ఉగ్ర మౌలిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసిందని చెప్పారు. అంతర్జాతీయ సంస్థల ఒత్తిడి, ముఖ్యంగా ఎఫ్ఏటీఎఫ్ నిఘా కూడా పాక్ వ్యూహం మారడానికి మరో కారణమని తెలిపారు. భవిష్యత్తులో భారత్పై జరిగే ఏ ఉగ్రదాడినైనా కేవలం సరిహద్దు దాటి జరిగిన ఉగ్ర చర్యగా చూడబోమని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. దాన్ని తమపై జరిగిన యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రకటించింది. దీంతో పాకిస్థాన్ తన ప్రమేయం బయటపడకుండా 'డినయబిలిటీ'కి (తిరస్కరణవాదం) ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## బిజినెస్

### కలిసొచ్చిన ఏఐ రంగం..
### 15 ట్రిలియన్ డాలర్లకు చేరిన కుబేరుల సంపద




కృత్రిమ మేధ కారణంగా ఒకవైపు చాలామంది ఉద్యోగాలు కోల్పోతుంటే.. మరోవైపు పెద్ద పెద్ద కంపెనీలు భారీగా సంపద సృష్టిస్తున్నాయి. ఏఐ రంగంలో పెట్టుబడులు కలసిరావడంతో ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల జనాభా పెరుగుతోంది. గతేడాది బిలియనీర్ల సంఖ్య దాదాపు 3800కు చేరినట్లు గ్లోబల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ అల్ట్రాటా తన వెల్త్ రిపోర్ట్‌లో వెల్లడించింది. వీరి మొత్తం సంపద సుమారు 15.1 ట్రిలియన్ డాలర్లకు (భారత కరెన్సీ ప్రకారం.. రూ.1,417.37 లక్షల కోట్లు) చేరుకున్నట్లు తెలిపింది. గత 5 ఏళ్లలో ఏఐ రంగంలో సగటున 30 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.283.25 కోట్లు) వరకు పెట్టుబడులు చేసిన కంపెనీలు అధిక మార్కెట్ విలువను సాధించాయని అల్ట్రాటా తన నివేదికలో పేర్కొంది. దీంతో బిలియనీర్ల సంపద 12.8 శాతం పెరగ్గా.. కుబేరుల సంఖ్య 8.2 శాతం ఎగబాకింది. ఏఐ రంగానికి సంబంధించిన టెక్నాలజీ స్టాక్స్‌లో పెట్టుబడులు భారీ సంపద సృష్టించాయని నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కుబేరుల మొత్తం సంపదలో.. 27శాతం కేవలం 29 మంది సూపర్ బిలియనీర్ల (50 బిలియన్ డాలర్లను మించి ఆదాయం ఉన్న వారిని ఇలా పరిగణిస్తారు) వద్దే ఉన్నట్లు పేర్కొంది. అత్యధికంగా 1,337 మంది బిలియనీర్లతో ఉత్తర అమెరికా మొదటి స్థానంలో నిలవగా, 1,081 మందితో ఐరోపా రెండో స్థానంలో ఉంది. ఆసియాలో 881 మంది బిలియనీర్లు ఉన్నారు. మొత్తం సంపన్నుల్లో మహిళలు కేవలం 13 శాతం మాత్రమే ఉండడం గమనార్హం.

### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు దరఖాస్తులు వచ్చాయి: కేంద్రం క్లారిటీ

కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ లభించలేదంటూ వచ్చిన వార్తల్ని కేంద్రం ఖండించింది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకం కింద ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఎవరూ ముందుకు రాలేదన్న వాదనను తోసిపుచ్చింది. అవన్నీ అవాస్తవాలని, ఇలాంటి అసత్యాలు ప్రాజెక్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపబోవని బొగ్గు గనుల మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ ఎన్‌టీపీసీ నుంచి ఇప్పటికే దరఖాస్తులు వచ్చాయని బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కంపెనీల నుంచి ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్న వాదనను తోసిపుచ్చిన కేంద్రం.. తొలి రౌండ్ అప్లికేషన్ విండో ప్రక్రియ సెప్టెంబర్ 7న ముగుస్తుందని స్పష్టం చేసింది. ఈ స్కీమ్‌లో భాగంగా దాదాపు 25 ప్రాజెక్టులకు గానూ.. రూ.2.5- 3 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తోంది. తద్వారా 50 వేల ఉద్యోగాలు సృష్టించొచ్చని భావిస్తోంది. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫికేషన్ చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. భారత్ ఇంధన అవసరాలకు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనే ఉద్దేశంతో దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు 'బొగ్గు వాయువీకరణ (కోల్ గ్యాసిఫికేషన్)' ప్రక్రియకు కేంద్రం సంకల్పించింది.

# ప్రపంచ కళలకు భారతీయ వేదిక.. ఎన్‌మ్యాక్



భారతీయ కళలు, సంస్కృతికి అంతర్జాతీయ వేదికగా.. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కళా ప్రదర్శనలు, సంగీత, నాటక ప్రదర్శనలను భారత ప్రేక్షకులకు చేరువ చేసే కేంద్రంగా నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (చీహీూజజ) తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ముంబైలో 2023 మార్చిలో ప్రారంభమైన ఈ సాంస్కృతిక కేంద్రం మూడేళ్ల ప్రస్థానంలో ఎన్నో ఘనమైన కళా వేడుకలకు వేదికను పంచింది. మూడేళ్లలో ఎన్‌మ్యాక్‌లో 3,500కు పైగా ప్రదర్శనలు జరిగాయి. దాదాపు 25 లక్షల మంది ప్రేక్షకులు సందర్శించగా.. సంగీతం, నాటకం, నృత్యం, దృశ్యకళ తదితర రంగాలకు చెందిన 10,500 మందికి పైగా కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. 15కుపైగా భాషల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లోని గ్రాండ్ థియేటర్ అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలకు వేదికగా నిలిచింది. ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్, వెస్ట్ సైడ్ స్టోరీ, మమ్మా మియా, ది ఫ్యాంటమ్ ఆఫ్ ఒపేరా, విక్‌డ్ వంటి ప్రపంచ ప్రసిద్ధ ప్రొడక్షన్స్ ఇక్కడ ప్రేక్షకులను అలరించాయి. అదే వేదికపై మొఘల్-ఎ-ఆజమ్: ది మ్యూజికల్, రాజాధిరాజ్: లవ్. లైఫ్. లీలాతో పాటు ఎన్‌మ్యాక్ ఒరిజినల్ ప్రొడక్షన్ ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్: సివిలైజేషన్ టు నేషన్ వంటి భారతీయ ప్రదర్శనలు సైతం ఘనంగా సాగాయి.

స్టూడియో థియేటర్, ది క్యూబ్ వేదికలు చిన్న స్థాయి, ప్రయోగాత్మక ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం కల్పించాయి. థియేటర్, సంగీతం, కామెడీ, నృత్యం తదితర విభాగాల్లో హిందీ, గుజరాతీ, మరాఠీ, బెంగాలీ సహా పలు భాషల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

దృశ్యకళల పరంగా ఎన్‌మ్యాక్‌లోని ఆర్ట్ హౌస్ అంతర్జాతీయ కళా ప్రపంచాన్ని ముంబైకి తీసుకొచ్చింది. లండన్‌లోని నేచురల్ హిస్టరీ మ్యూజియంతో కలిసి వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్, దియా ఆర్ట్ ఫౌండేషన్ సహకారంతో లైట్ ఇన్‌టు స్పేస్, భక్తి, బల్గరీ సెర్పెంటి ఇన్ఫినిటో వంటి ప్రదర్శనలు నిర్వహించింది. ప్రస్తుతం సెకెండ్ నేచర్ పేరుతో కొనసాగుతున్న ప్రదర్శనలో టీమ్‌ల్యాబ్, ఎ.ఎ.మురకామి, ఈఎస్ డెవ్లిన్, ర్యాండమ్ ఇంటర్‌నేషనల్ తదితర కళాకారులు, స్టూడియోల తొమ్మిది భారీ స్థాయి ఇన్‌స్టాలేషన్లు ఉన్నాయి. ఈ ప్రదర్శన 2027 జనవరి వరకు కొనసాగనుంది. అంతర్జాతీయ కళా రంగంతో ఎన్‌మ్యాక్ అనుబంధం ముంబైకే పరిమితం కాలేదు. 61వ వెనిస్ బియన్నాలేలో ఇండియా పెవిలియన్‌ను ప్రదర్శించేందుకు భాగస్వామ్యం చేయడం ద్వారా భారత సమకాలీన కళాకారులకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించే అవకాశాన్ని కల్పించింది. ఈ కార్యక్రమంలో ఐదుగురు సమకాలీన భారతీయ కళాకారులను ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లింది. ఎన్‌మ్యాక్ నాలుగో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ భారతీయ, అంతర్జాతీయ కళా ప్రపంచాల మధ్య ఈ సాంస్కృతిక మార్పిడి మరింత విస్తరించనుంది. రానున్న రోజుల్లో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్: సివిలైజేషన్ టు నేషన్' తిరిగి ప్రదర్శితం కానుండగా.. చికాగో రానుంది. అలాగే ఆస్కార్ నామినీ సంగీత దర్శకుడు మ్యాక్స్ రిక్టర్ తొలిసారి భారత్‌లో ప్రదర్శన ఇవ్వనున్నారు. దీంతో భారత ప్రేక్షకులకు ప్రపంచ స్థాయి కళా అనుభవాలను అందించడంతో పాటు, భారతీయ కళలు, కథనాలకు అంతర్జాతీయ వేదిక కల్పించే ఎన్‌మ్యాక్ పాత్ర మరింత బలోపేతం కానుంది.

# జాగ్వార్ ల్యాండ్ రోవర్ కంపెనీలో 4వేల ఉద్యోగాలు కోత!



టాటా మోటార్స్‌కు చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ ల్యాండ్ రోవర్ భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించే యోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో బ్రిటన్‌లో దాదాపు 4 వేల ఉద్యోగాలకు కోత విధించనున్నట్లు 'ది టైమ్స్' కథనం పేర్కొంది. అమెరికా టారిఫ్‌లు, వాహన తయారీ ఖర్చులు పెరగడం, విక్రయాలు తగ్గడమే ఇందుకు కారణమని తెలిపింది. మరోవైపు, ఉద్యోగాల కోతకు సంబంధించి ఇప్పటికే సిబ్బందికి సమాచారం అందజేశామని, త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడనున్నట్లు కంపెనీ పేర్కొన్నట్లు సదరు వార్తా కథనం తెలిపింది. ఆర్థికపరమైన అంశాలకు తగ్గట్టుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేతన సిబ్బంది, మేనేజ్‌మెంట్ టీమ్‌లపై ఈ ప్రభావం పడే అవకాశం ఉంది. కాగా, బ్రిటన్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థల్లో ఒకటైన జేఎల్‌ఆర్ సంస్థ.. బ్రిటన్‌లో సుమారు 34 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అయ్యే భారీ వ్యయం, చైనా నుంచి ఎదురవుతున్న తీవ్రమైన పోటీ, అంతర్జాతీయ ఆంక్షల ఒత్తిళ్లను తట్టుకొనేందుకే కంపెనీ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ఏడాది జూన్ చివరి నాటికి కంపెనీ ఆదాయం దాదాపు 10 శాతం వరకు తగ్గడం గమనార్హం. మరోవైపు, జర్మనీ కార్ల తయారీ దిగ్గజం ఫోక్స్‌వ్యాగన్ కూడా లక్ష ఉద్యోగాలకు కోత విధిస్తున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# బీసీసీఐకి షాకిచ్చిన ఒలింపిక్ సంఘం..

## క్రికెటర్లకు వసతులపై కీలక సూచన..!




ఆసియా క్రీడల్లో క్రికెటర్ల సౌకర్యార్థం మౌలిక వసతులు లేకపోవడంపై అసంతృప్తితో ఉన్న బీసీసీఐకి భారత ఒలింపిక్ సంఘం షాకిచ్చింది. జపాన్‌లోని ఐచీ- నగోయాలో టెంట్‌లోనే డ్రెస్సింగ్ రూమ్, 500 మీటర్ల దూరంలో వాష్‌రూమ్‌పై భారత బోర్డు ఫిర్యాదును తిరస్కరించింది. నిర్వాహకులు ఏర్పాటు చేసిన వాటితోనే సర్దుకుపోవాలని సూచించింది ఐఓఏ. ఒకవేళ టీమిండియా క్రికెటర్లకు ఇబ్బందిగా ఉంటుందని భావిస్తే.. సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేసుకోవచ్చని పేర్కొంది. దాంతో.. టోర్నీ నిర్వాహకులను నమ్ముకునే కంటే భారత ప్లేయర్ల కోసం మెరుగైన వసతులు కల్పించడంపై బీసీసీఐ దృష్టి సారించనుంది. సెప్టెంబర్ 19వ తేదీ నుంచి జపాన్ వేదికగా ఆసియా క్రీడలు మొదలవ్వనున్నాయి. అయితే.. ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే అథ్లెట్లు, క్రికెటర్లకు వసతులు, ఏర్పాట్లు మాత్రం ఆశించిన స్థాయిలో లేవు. టెంట్లలో లేదా కంటైనర్లలో వసతి, ఆమడ దూరంలో టాయిలెట్లు.. వంటివి క్రికెటర్లకు అసౌకర్యాన్ని కలిగిస్తాయని వాపోతున్న బీసీసీఐకి కీలక సూచన చేసింది భారత ఒలింపిక్ సంఘం. టైమ్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం.. వసతులపై అభ్యంతరం ఉంటే సొంతంగా ఏర్పాటు చేసుకునేందుకు అభ్యంతరం చెప్పబోమని బీసీసీఐకి ఐఓఏ స్పష్టం చేసింది. 'బీసీసీఐ సీఈవో హేమంగ్ అమిన్ మాతో టచ్‌లో ఉన్నారు. జపాన్‌లో వసతుల పరిశీలన కోసం బీసీసీఐ ఓ బృందాన్ని పంపిస్తోంది. అందుకు మాకు అభ్యంతరం లేదు. ఆసియా క్రీడల్లో ఇలా వసతులపై ఫిర్యాదులు రావడం ఇదే మొదటిసారి. భారత బృందాన్ని ఒకేలా చూస్తాం. అందుకే క్రికెటర్లకు వసతుల్లో మార్పులు చేయలేం. ఈ పరిస్థితుల్లో అథ్లెట్ల మంచీచెడూ బీసీసీఐ చూసుకోనుంది. వసతుల పరంగా కొత్త మార్పులేవీ ఉండబోవని భారత ఒలింపిక్ సంఘం స్పష్టం చేసినట్టు సమాచారం. నిర్వాహకులు ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలి. 'మా వల్ల కాదంటే మాత్రం.. సొంతంగా ఏర్పాటు చేసుకోవచ్చు' అని బీసీసీఐకి ఐఓఏ తేల్చి చెప్పింది' అని ఐఓఏ సీఈవో రఘురామ్ అయ్యర్ వెల్లడించారు. 'జపాన్‌లో ఆసియా క్రీడల ఏర్పాట్ల పట్ల ఏసీసీ, బీసీసీఐ సంతృప్తిగా లేవు. అందుకని పరిశీలకులను జపాన్ పంపిస్తాం. వారు అక్కడి పరిస్థితులపై మాకు నివేదిక ఇస్తారు. టెంట్లలో డ్రెస్సింగ్ రూమ్ ఏర్పాటు చేశారని, వాష్‌రూమ్‌లు 500 మీటర్ల దూరంలో ఉన్నాయి. దాంతో, క్రికెటర్లు అసౌకర్యానికి గురవుతారనే విషయాన్ని ఏసీసీ సమావేశంలో జపాన్ ఒలింపిక్ అధికారుల దృష్టికి తీసుకొచ్చాం. అంతేకాదు హోటల్ గదులు కూడా చిన్నగా ఉన్నాయి' అని బీసీసీఐ వర్గాలు ఏఎన్ఐతో పేర్కొన్న విషయం తెలిసిందే. టోర్నీ ఆరంభం కల్లా పరిస్థితిలో మార్పు లేకుంటే బీ టీమ్‌ను పంపాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్టు కథనాలు వచ్చాయి. అయితే.. భారత బోర్డు మాత్రం ఈ విషయమై ఎలాంటి ప్రకటన చేయలేదు. భారత పురుషుల స్క్వాడ్ -- శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), శివం దూబే, తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, నితీశ్ రెడ్డి, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రానా, అర్ష్‌దీప్, బుమ్రా. భారత మహిళల స్క్వాడ్ -- హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్) స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, ప్రతీకా రావల్, రీచా ఘోష్(వికెట్ కీపర్), జి.కమలిని(వికెట్ కీపర్), భారతి ఫుల్‌మాలి, శ్రీచరణి, రేణుకా సింగ్, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, నందిని శర్మ.

### కేఎల్ లేకపోయినా దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు మేం సిద్ధం



ఒటర్నెట్ డెస్క్: దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు సర్వం సిద్ధమైంది. ఆదివారం నుంచే ఈస్ట్ జోన్, సౌత్ జోన్ జట్ల మధ్య తుది పోరు జరగనుంది. తిలక్ వర్మ నాయకత్వంలోని సౌత్ జోన్ జట్టులో సిరాజ్, దేవదత్ పడిక్కల్ ఆడటం ఖాయమే. అయితే, కేఎల్ రాహుల్ రాకపై సందిగ్ధత ఉంది. రాహుల్ ఈ మ్యాచ్‌లో ఆడటం లేదని తిలక్ వెల్లడించాడు. ఫైనల్ నేపథ్యంలో ఇరు జట్ల కెప్టెన్లు తిలక్, ఇషాన్ కిషన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. "సీనియర్ పేసర్ షమీని అడ్డుకొనేందుకు సిద్ధంగానే ఉన్నాం. ఈ మ్యాచ్ రసవత్తరంగానే ఉండబోతోంది. గత మ్యాచ్‌లో షమీ ఎలా బౌలింగ్ చేశాడో మేం గమనించాం. బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తాడు. అతడి బౌలింగ్‌ను ఎదుర్కొని సత్తా చాటుతాం" అని తిలక్ వర్మ తెలిపాడు. "మహ్మద్ షమీ అత్యుత్తమ ప్లేయర్. బెంగాల్ తరఫున ఆడేటప్పటి నుంచి అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్లు తీయడంతోపాటు మైదానంలో తన శక్తినంతా వినియోగిస్తాడు. భారత క్రికెట్‌కూ ఎన్నో సేవలు అందించాడు. ఇప్పుడందరూ వయసు గురించి మాట్లాడుతున్నారు. కానీ, అది కేవలం ఒక నంబర్ మాత్రమే. అతడి కష్టం గురించి ఎవరూ అనడం లేదు. ఇప్పటికీ షమీ భాయ్‌లో వికెట్ల దాహం తీరలేదు" అని ఇషాన్ తెలిపాడు. షమీతోపాటు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది. సెమీస్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ దులీప్ ట్రోఫీ ఫైనల్‌ను చూసేందుకు చెన్నై వెళ్లనున్నాడు. అతడి పదవీకాలంపై ఇటీవల పెద్ద చర్చే జరిగింది. అక్టోబర్ 4 వరకు ఉన్నప్పటికీ.. వచ్చే ఏడాది వరల్డ్ కప్ వరకూ పొడిగింపు ఉండే అవకాశం ఉంది. ఆ విషయంపై చెన్నైలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా - అగార్కర్ మధ్య సమావేశం జరగనుంది. ఇటీవల రివ్యూ మీటింగ్‌కు వ్యక్తిగత కారణాల వల్ల అగార్కర్ గైర్హాజరైన సంగతి తెలిసిందే. ఇక ఆసియా గేమ్స్ (సాంఖ్యఅ +ఖఎవం) కోసం భారత్ మరో రెండు వారాల్లో జపాన్‌కు వెళ్లనుంది. జట్టుతోపాటు అదనంగా మరికొందరిని నెట్ బౌలర్లుగా పంపించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మయాంక్ యాదవ్, కార్తిక్ త్యాగితోపాటు మోసిన్ ఖాన్ అవకాశం ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆసియా క్రీడలకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్న వీవీఎస్ లక్ష్మణ్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## స్పోర్ట్స్

### వాళ్లిద్దరి రాకతో
### మా జట్టు మరింత బలపడింది



దేశవాళీ ప్రతిష్టాత్మక రెడ్ బాల్ టోర్నమెంట్ దులిప్ ట్రోఫీ-2026 ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా ఈస్ట్ జోన్- సౌత్ జోన్ టైటిల్ పోరులో అమీతుమీ తేల్చుకుంటాయి. ఈ నేపథ్యంలో సౌత్ జోన్ జట్టుకు శుభవార్త అందింది. టీమిండియా స్టార్లు మహ్మద్ సిరాజ్, దేవదత్ పడిక్కల్ జట్టుతో చేరారు. సౌత్ జోన్ కెప్టెన్, టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మ శనివారం ధ్రువీకరించాడు. పడిక్కల్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని తెలిపాడు. మ్యాచ్‌కు ముందు విలేకరులతో మాట్లాడుతూ..

మరింత పటిష్టంగా "పడిక్కల్ రాకతో మా బ్యాటింగ్ లైనప్ మరింత పటిష్టంగా మారింది. గత రెండు, మూడు మ్యాచ్‌లలో అతడు అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. నిజంగా అతడు రావడం మా జట్టుకు అదనపు బలం. ఇక సిరాజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మా బౌలింగ్ విభాగానికి సిరాజ్ బలంగా మారాడు. తన అనుభవాన్ని యువ ఆటగాళ్లతో పంచుకున్నాడు. మా జట్టులోని కొంత మంది జూనియర్ ఆటగాళ్లకు ఇదొక అదనపు ప్రయోజనం.

**ఓపెనర్లుగా వాళ్లే**

ఇక ఇంతకుముందు రికీ భుయ్ ఓపెనర్‌గా వచ్చాడు. అయితే, అతడు మిడిలార్డర్‌లో ఆడుతున్నాడు. ఇప్పుడు జగ్గీ (జగదీశ్ నారాయణన్)తో కలిసి మరోసారి ఓపెనింగ్ చేస్తాడు. జట్టు ప్రయోజనాలకు అనుగుణంగా సీనియర్ ప్లేయర్ రికీ భుయ్ సేవలు వాడుకుంటున్నాము" అని తిలక్ వర్మ తెలిపాడు.

**నో రాహుల్**

కాగా పడిక్కల్ వన్‌డౌన్‌లో ఆడుతుండటంతో.. ఆంధ్ర ప్లేయర్ షేక్ రషీద్‌పై వేటు పడింది. కీలక సెమీస్ మ్యాచ్‌లో అతడు (0,1) పూర్తిగా విఫలమయ్యాడు. ఇదిలా ఉంటే.. పడిక్కల్, సిరాజ్‌లతో పాటు టీమిండియా టెస్టు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ కూడా సౌత్ జోన్ తరఫున దులిప్ ట్రోఫీ ఫైనల్లో ఆడతాడనే ప్రచారం జరిగింది. అయితే, తిలక్ వర్మ మాత్రం జగ్గీ-రికీ భుయ్ ఓపెనర్లుగా వస్తారని.. పరోక్షంగా ఈ ప్రచారాన్ని ఖండించాడు. ఇదిలా ఉంటే.. టీమిండియా ఇటీవలే శ్రీలంక పర్యటన ముగించుకుంది. ఈ టూర్‌లో భాగంగా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను భారత్ 1-0తో గెలిచింది. వన్‌డౌన్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ రెండు టెస్టుల్లో కలిపి రెండు శతకాలు బాదాడు. మరోవైపు.. సిరాజ్ లంకతో టెస్టు సిరీస్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు.

# ‘ఆ నలుగురు’ దర్శకుడి కొత్త ప్రయోగం!

## భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్‌తో సినిమా..



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు చంద్ర సిద్ధార్థ్ మరో వినూత్న ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ‘ఆ నలుగురు’, ‘మధుమాసం’, ‘అందరి బంధువయా’, ‘ఆటగదరా శివా’ వంటి వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఆయన, తాజాగా ‘ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు’ అనే హై-కాన్సెప్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రానికి దర్శకత్వం వహించారు. ‘ఎ ఫర్‌బిడెన్ రాగ ఫ్రమ్ ఎ ఫర్‌బిడెన్ సాగా’ అనేది దీనికి ఉప శీర్షిక. ఫిల్మోత్సవ్ బ్యానర్‌పై చంద్ర సిద్ధార్థ్ స్వయంగా నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.వీశీజఅవం ఇది కేవలం సినిమా మాత్రమే కాదని, భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్‌తో వస్తున్న తొలి చిత్రమని యూనిట్ చెబుతోంది. ప్రముఖ దివంగత దర్శక-రచయిత మదన్ అందించిన కథతో ఈ సినిమా రూపొందింది. మదన్ తన చివరి రోజుల్లో ప్లాన్ చేసిన ఈ కథాంశంపై చంద్ర సిద్ధార్థ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఒకప్పుడు మదన్ అందించిన కథతోనే ‘ఆ నలుగురు’ వంటి క్లాసిక్ చిత్రాన్ని తీసిన చంద్ర సిద్ధార్థ్, ఇప్పుడు మరోసారి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశారు. ఈ చిత్ర కథాంశం అత్యంత ఆసక్తికరంగా సాగుతుంది. ప్రతిరోజూ రాత్రి సరిగ్గా పదిన్నర గంటలకు ఒక నిర్దిష్ట రేడియో స్టేషన్ నుంచి ఒకే పాట ప్రసారమవుతూ ఉంటుంది. ఆ పాటను నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు కోరుతుంటారు. ఈ విభిన్నమైన కాన్సెప్ట్ ఆధారంగానే సినిమా టైటిల్‌ను పెట్టడం విశేషం. కేవలం వినోదం మాత్రమే కాకుండా, ఇది తెలుగు తెరపై వస్తున్న మొట్టమొదటి మిస్టరీ మ్యూజికల్ చిత్రం కావడం మరో ప్రత్యేకత. సౌండ్ థెరపీ, న్యూరోసైన్స్, బ్రెయిన్ మ్యాపింగ్, జ్ఞాపకాలు, మానవ మెదడుకు, ధ్వనికి మధ్య ఉన్న సంబంధం, అపరాధ భావన వంటి సరికొత్త అంశాలను మేళవించి దర్శకుడు ఈ మిస్టరీ కథనాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంతో హర్ష హీరోగా టాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. ఆయన సరసన అమైరా గోస్వామి కథానాయికగా నటిస్తుండగా, సుజనా రెడ్డి, ఇనాయా సుల్తానా, రవివర్మ అనిరుధ్ శ్రీవాస్తవ, అశోక్‌వర్ధన్, రేఖా నిరోషా, సన్నీ, గిరి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రంలో సంగీతానికి అత్యంత ప్రాధాన్యత ఉండటంతో జే రెక్స్ అందించిన బాణీలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ సినిమాకు కథ: మదన్, సంగీతం: జే రెక్స్, పాటలు: చంద్ర సిద్ధార్థ్, మాటలు: పులగం చిన్నారాయణ, ఆర్ట్: అంజి కొయ్యల, సినిమాటోగ్రఫీ: సామ్ సుప్రీత్, ఎడిటింగ్: బొబ్బిలి భానుప్రకాశ్, గిరిధర్, సహ నిర్మాతలు: అగస్త్య మంజు, సాగర్, మహి, సమర్పణ: వై.వి.సత్యనారాయణ రాజు అందించగా, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతలను చంద్ర సిద్ధార్థ్ స్వయంగా నిర్వర్తించారు. విభిన్నమైన కథాంశాలతో ప్రయోగాత్మక చిత్రాలను ఆదరించే తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ వినూత్న ప్రయత్నం ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.



# 18 ఏళ్ల సినీ ప్రయాణం.. అభిమానులకు నాని స్పెషల్ ప్రామిస్, ‘ది ప్యారడైజ్’ క్లిప్ వైరల్

టాలీవుడ్‌లో ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా తన స్వశక్తితో ఎదిగి స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయకుల్లో నేచురల్ స్టార్ నాని ఒకరు. సహజమైన నటన, విభిన్నమైన కథల ఎంపిక, తనదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. హీరోగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ తన అభిరుచిని చాటుకుంటున్న నాని.. తాజాగా తన సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయిని పూర్తి చేసుకున్నారు. నాని సినీ రంగ ప్రవేశం చేసి తాజాగా 18 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్టులు, ఎడిట్స్, వీడియోలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. నాని కెరీర్‌లోని కీలక చిత్రాలను గుర్తు చేసుకుంటూ.. ఆయన సాధించిన విజయాలను సెలబ్రేట్ చేశారు. ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టి.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత హీరోగా మారి నేచురల్ స్టార్‌గా ఎదిగిన నాని ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. వరుస విజయాలతో పాటు వైవిధ్యమైన సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. తన 18 ఏళ్ల సినీ ప్రయాణంపై నాని కూడా సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 18 ఏళ్లు పూర్తవడంతో సినిమాల్లో తాను ఇప్పుడు పెద్దవాడినయ్యాననే భావనను సరదాగా వ్యక్తం చేశారు. సాధారణంగా 18 ఏళ్లు దాటితే అడల్ట్ అంటారు కదా.. అదే విధంగా టాలీవుడ్‌లో కూడా తనకు 18 ఏళ్ల వయసు వచ్చినట్లుగా నాని సరదాగా చెప్పుకొచ్చారు.అయితే ఈ సందర్భంగా ఆయన చేసిన మరో కామెంట్ అభిమానులను మరింతగా ఆకట్టుకుంది. ఇన్నేళ్లుగా తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమను ఎప్పటికీ తేలికగా తీసుకోనని నాని స్పష్టం చేశారు. తన కెరీర్‌లో అభిమానుల పాత్ర ఎంతో కీలకమనే విషయాన్ని నాని మరోసారి గుర్తు చేసుకున్నారు. తనపై ప్రేక్షకులు, అభిమానులు చూపిస్తున్న ప్రేమను తాను ఎప్పుడూ అలుసుగా తీసుకోలేదని.. భవిష్యత్తులోనూ తీసుకోనని ప్రామిస్ చేశారు.18 ఏళ్ల కెరీర్‌ను పూర్తి చేసుకున్న సందర్భంగా నాని చేసిన ఈ మాటలు అభిమానులకు బాగా కనెక్ట్ అయ్యాయి. స్టార్ హీరోగా ఎదిగిన తర్వాత కూడా అభిమానుల ప్రేమకు ఇంత విలువ ఇస్తూ మాట్లాడటంతో సోషల్ మీడియాలో ఆయనపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఇక తన 18 ఏళ్ల సినీ ప్రయాణానికి సంబంధించిన ఈ ప్రత్యేక సందర్భాన్ని నాని తన రాబోయే చిత్రం ‘ది ప్యారడైజ్’కు సంబంధించిన క్లిప్‌తో పంచుకోవడం మరింత ఆసక్తిని పెంచింది. సినిమా నుంచి షేర్ చేసిన ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది.




# ‘లెనిన్’ హీరోయిన్‌కు మోహన్‌లాల్ సినిమా ఛాన్స్.. ‘ఆపరేషన్ గంగ’తో మాలీవుడ్ ఎంట్రీ!

ఈ ఏడాది టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్న సినిమాల్లో ‘లెనిన్’ కూడా ఒకటిగా నిలిచింది. అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ చిత్రం ఇద్దరి కెరీర్‌లోనూ కీలకంగా మారింది. చాలాకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, భాగ్యశ్రీలకు ఈ సినిమా మంచి కంబ్యాక్‌ను అందించింది. ముఖ్యంగా ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే తన అందం, నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ‘లెనిన్’ తర్వాత ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు వస్తాయని భావించిన సమయంలోనే ఈ బ్యూటీ మరో భారీ ప్రాజెక్ట్‌ను సొంతం చేసుకున్నారు. అది కూడా మాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో మోహన్‌లాల్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కావడం విశేషం. మోహన్‌లాల్ హీరోగా తెరకెక్కనున్న భారీ చిత్రం ‘ఆపరేషన్ గంగ’లో భాగ్యశ్రీ బోర్సే కీలక పాత్రలో నటించనున్నట్లు తాజాగా మేకర్స్ ప్రకటించారు.. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం ద్వారా ఆమె మలయాళ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటికే ‘లెనిన్’తో తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకున్న భాగ్యశ్రీ.. ఇప్పుడు మోహన్‌లాల్ లాంటి సీనియర్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం దక్కించుకోవడంతో ఆమె కెరీర్‌కు ఇది మరో కీలక మలుపుగా మారనుంది.అయితే సినిమాలో ఆమె పోషించబోయే పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. దీంతో మోహన్‌లాల్‌తో ఆమె స్క్రీన్ షేర్ చేసుకునే విధానం ఎలా ఉంటుంది? ఆమె పాత్ర కథలో ఎంత కీలకంగా ఉండబోతోంది? అనే ఆసక్తి నెలకొంది.

# ఇండస్ట్రీ మారాలంటే ప్రేక్షకులు మారాలి..

## ‘పెద్ది’ వివాదంపై తాప్సీ కామెంట్స్!



భారతీయ సినిమాలలో మహిళలను వస్తువులుగా చూపించడంపై నటి తాప్సీ పన్ను కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం దర్శక-నిర్మాతలు మాత్రమే కాకుండా, ప్రేక్షకులు కూడా ఈ ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ‘పెద్ది’, ‘టాక్సిక్’ వంటి చిత్రాలపై వస్తున్న విమర్శల నేపథ్యంలో తాప్సీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక ఇంటర్వ్యూలో తాప్సీ మాట్లాడుతూ.. ప్రేక్షకులు కోరుకుంటున్నదే మేము ఇస్తున్నాము అనే వాదనను చిత్ర పరిశ్రమ తరచుగా తెరపైకి తెస్తుందని చెప్పారు. జనాలు ఏది కోరుకుంటే అది ఇవ్వకపోతే డబ్బులు ఎలా వస్తాయని మేకర్స్ భావిస్తారని, ఈ ఆలోచనా విధానం వల్ల అసలు కళ, నైపుణ్యం వెనుకబడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నటులు, దర్శకులు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేరని, సోషల్ మీడియాలో ప్రేక్షకులు వ్యవహరించే తీరు ఈ సంస్కృతి కొనసాగడానికి కారణమవుతోందని ఆమె విమర్శించారు. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, కొందరు మాత్రం ఆ చిత్రాలలోని ఫోటోలను జూమ్ చేయడం, వీడియోలలో విచిత్రమైన కోణాలను ఉపయోగించి వైరల్ చేయడం వంటి పనులకు పాల్పడుతున్నారని తాప్సీ గుర్తుచేశారు. దీనివల్ల సోషల్ మీడియాలో అలాంటి కంటెంట్‌కు ఆదరణ ఉందని మేకర్స్‌కు సంకేతాలు వెళ్తున్నాయని చెప్పారు. కోవిడ్ మహమ్మారికి ముందు భారతీయ సినిమా మంచి పురోగతిని సాధించి ప్రపంచ స్థాయి చిత్రాలతో పోటీ పడిందని, అయితే ఇప్పుడు మళ్లీ పరిశ్రమ వెనకడుగు వేస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై చిత్రనిర్మాతలు చివరికి బాధ్యతంతా ప్రేక్షకులపైనే నెట్టేస్తారని, ఆ సమయంలో నటుల దగ్గర ఎలాంటి సమాధానం ఉండదని తాప్సీ వాపోయారు. ఈ పోరాటంలో నటులు ఒంటరివారైపోతారని, కేవలం ప్రేక్షకులు మాత్రమే తమకు సహాయం చేసి ఈ యుద్ధంలో గెలిపించగలరని ఆమె పేర్కొన్నారు. కాగా, రామ్ చరణ్ హీరోగా నటించిన ‘పెద్ది’ చిత్రంలో జాన్వీ కపూర్ పాత్రపై వచ్చిన విమర్శలు, యష్ చిత్రం ‘టాక్సిక్’ లో మహిళల చిత్రీకరణపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిన తరుణంలో తాప్సీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

# సమాజాన్ని జాగృతం చేస్తూ విశేష సేవలు

**సీనియర్ జర్నలిస్టు కొప్పుల గంగాధర్‌కు ఘన సన్మానం**

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుర్గం సాయిలు**

**బీర్కూర్, ప్రజాజ్యోతి,** సెప్టెంబర్ 5:సమాజంలో విజ్ఞానాన్ని పెంపొందిస్తూ, ప్రజల్లో అక్షర చైతన్యాన్ని రగిలించే గురువుల మాదిరిగానే.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజాన్ని జాగృతం చేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని బీర్కూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుర్గం సాయిలు అన్నారు. ప్రజల సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సమాజంలో జరుగుతున్న మంచి, చెడు పరిణామాలను ప్రజలకు తెలియజేస్తూ జర్నలిస్టులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

గురుదినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో సేవలందిస్తూ, పలువురు జర్నలిస్టులకు మార్గదర్శిగా నిలిచిన సీనియర్ జర్నలిస్టు కొప్పుల గంగాధర్‌ను బీర్కూర్ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుర్గం సాయిలు మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులపై బాధ్యతను గుర్తు చేయడంతో పాటు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడంలో పాత్రికేయుల సేవలు విశేషమైనవని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు కొప్పుల గంగాధర్ తన సుదీర్ఘ పాత్రికేయ ప్రస్థానంలో అనేక సామాజిక అంశాలను ప్రజల దృష్టికి తీసుకువచ్చారని, తన అనుభవంతో నేటితరం జర్నలిస్టులకు మార్గనిర్దేశం చేస్తున్నారని సాయిలు కొనియాడారు. జర్నలిజం రంగంలో సీనియర్ల అనుభవాలను గౌరవించడం, వారి సేవలను గుర్తించడం నేటితరం పాత్రికేయుల బాధ్యత అని అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. గతంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పాత్రికేయ రంగంలో పనిచేసిన సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత కాలంలో జర్నలిజంలో వేగంతో పాటు వాస్తవ నిర్ధారణ, సామాజిక బాధ్యత కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సీనియర్ల అనుభవాలను ఆదర్శంగా తీసుకుని నేటితరం జర్నలిస్టులు




మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు కొప్పుల గంగాధర్‌ను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుర్గం సాయిలు, ప్రధాన కార్యదర్శి పుల్లేని విఠల్, కోశాధికారి పుల్లేని సునీల్, జర్నలిస్టులు శ్రీనివాస్, హనుమాన్లు, నగేష్, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు







**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజల భద్రత, మత సామరస్యం కాపాడేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి అధికారులను ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాలు సెప్టెంబర్ 14 నుంచి 24వ తేదీ వరకు, విగ్రహాల నిమజ్జనం సెప్టెంబర్ 24న నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి లోతును ముందుగానే గుర్తించి, ప్రమాదాలు జరగకుండా పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని, మైక్ అనుమతులు కూడా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమతించిన సమయానికి మించి ధ్వని వ్యవస్థలను వినియోగించరాదని, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రార్థనా స్థలాల సమీపంలో అధిక శబ్దంతో మైక్‌లు వినియోగించకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

నిమజ్జన ప్రాంతాల్లో ప్రొఫెషనల్ ఈతగాళ్లు, పడవలు, రక్షణ జాకెట్లు అందుబాటులో ఉంచాలని, వైద్య బృందాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది, వాహనాలను అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. నిమజ్జనం రోజున శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిబంధనల మేరకు మద్యం విక్రయాలపై నిషేధాజ్ఞలు అమలు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి మరియు పర్యావరణహిత వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి కోరారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు.

ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఏవైనా అత్యవసర సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారులు ఏర్పాటు చేసే టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. టోల్‌ఫ్రీ నంబర్‌ను ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ హిమబిందు, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపాధ్యాయులే పునాది

**ఉపాధ్యాయులకు ఘనంగా అవార్డులు అందజేత**

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయుల బోధనలే నిరంతర ప్రేరణ

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి

ఉపాధ్యాయుల బోధనలు తనకు నిరంతరం ప్రేరణను అందిస్తున్నాయని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

తన చిన్ననాటి విద్యాభ్యాసంలో బోధించిన ఉపాధ్యాయులను, వారు చూపిన అభిమానాన్ని ఇప్ప ఉమారాణి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయాలు తనకు కొత్త అయినప్పటికీ, నిరంతరం ఉత్సాహంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలోచించేందుకు ఆనాటి ఉపాధ్యాయుల బోధనలు, సూచనలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు.

జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయుల సేవలను ఆమె కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ



సంస్థ అధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లాలో చక్కగా పనిచేస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రతి నెల ఒకటో తేదీన ఉపాధ్యాయులకు జీతాలు అందేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ఈ సందర్భంగా జిల్లాలో ఎంపికైన ముగ్గురు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ముగ్గురు ప్రాథమిక పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, 27 మంది స్కూల్ అసిస్టెంట్లు, 25 మంది ఎస్‌జీటీలు, ఒక మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు, ఒక కేజీబీవీ ప్రత్యేక అధికారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్, వెంకట రమణ రావు, కృష్ణ చైతన్య, సుకన్య, సిద్ధరామిరెడ్డి, ఎంఈఓలు యూసెఫ్, విజయ్ కుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌కు ఘన వీడ్కోలు

**నూతన మేనేజర్‌గా సౌజన్య బాధ్యతల స్వీకరణ**

**గాంధారి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసిన మల్లేష్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన బ్రాంచ్ మేనేజర్‌గా సౌజన్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది, ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు, స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు బ్యాంక్ మేనేజర్‌గా సేవలందించిన మల్లేష్‌ను సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సౌజన్యకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన మేనేజర్ సౌజన్య మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బ్యాంకు సిబ్బంది, ఐకేపీ సిబ్బంది సహకారంతో సేవలను మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీలు గొర్రె రాములు, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్, వీవోఏలు గోపాల్‌రావు, మయూరి, లక్ష్మీదేవి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ పైపుల లీకేజీలు.. తాగునీటికి ఇబ్బందులు

**అధికారుల నిర్లక్ష్యంతో నీరు వృథా అవుతోందని లింబూర్ గ్రామస్థుల ఆవేదన**





**డోంగ్లి సెప్టెంబర్. 05 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల కేంద్రంలోని లింబూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సమస్య తీవ్రంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పైపులైన్లకు తరచూ లీకేజీలు ఏర్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పైపులు లీకేజీ కావడంతో విలువైన మిషన్ భగీరథ నీరు రోడ్లపై కి వచ్చి వృథాగా పోతోందని ప్రజలు చెబుతున్నారు. ఒకవైపు గ్రామంలోని కొన్ని ప్రాంతాలకు సక్రమంగా మిషన్ భగీరథ నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు సరఫరా అవుతున్న నీరు పైపుల లీకేజీల కారణంగా వృథా అవుతోందని వాపోతున్నారు. నీటి సరఫరా సమయంలో లీకేజీల ద్వారా పెద్ద మొత్తంలో నీరు వృథాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనిపించడం లేదని వారు పేర్కొంటున్నారు. గ్రామంలో ఎక్కడెక్కడ పైపుల లీకేజీలు ఉన్నాయో గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి, ప్రతి కుటుంబానికి సక్రమంగా మిషన్ భగీరథ నీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. పైపుల లీకేజీలపై తక్షణమే స్పందించి నీటి వృథాను అరికట్టడంతో పాటు, తాగునీటి సరఫరాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లింబూర్ గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## పారదర్శకంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా

**సవరణ ప్రక్రియ చేపట్టాలి**



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి కామారెడ్డి పట్టణంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్--2026) కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని పోలింగ్ కేంద్రం నంబర్ 262 పరిధిలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర ప్రక్రియలను ఎన్నికల నిబంధనల మేరకు చేపట్టాలని తెలిపారు. ఓటర్ల నుంచి అందే దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, సూపర్‌వైజర్ అధికారులు, వార్డు అధికారులు, బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఓ లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

**రూ.80 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం.. నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**





**జుక్కల్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 5:** జుక్కల్ నియోజకవర్గంలో విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, పాఠశాలల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జుక్కల్ మండలంలోని బిజ్జల్వాడి, జుక్కల్, ఖండేబల్లూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదుల అవసరాన్ని గుర్తించి, వాటి నిర్మాణం కోసం మొత్తం రూ.80 లక్షల నిధులను వెచ్చించారు. నిధులతో నిర్మించిన నూతన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు పూర్తికావడంతో శనివారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితేనే విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తరగతి గదుల కొరత లేకుండా అదనపు భవనాల నిర్మాణం చేపట్టడం ద్వారా విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మరిన్ని ప్రతిపాదనలను పరిశీలించి, దశలవారీగా నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతన తరగతి గదులు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో అదనపు వసతులు కల్పించడంతో విద్యార్థుల విద్యాభ్యాసానికి మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని కొండల్లో కొలువైన కలియుగ దైవానికి శ్రావణమాసం శోభ

**పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు.. గోవింద నామస్మరణతో మార్మోగిన శ్రీవారి గిరులు**

**ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు**





**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 5:** పచ్చని కొండల మధ్య కొలువుదీరిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి శ్రావణమాసం చివరి శనివారం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో శనివారం ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు పరిసర జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరగా, ఆలయ ప్రాంగణం మొత్తం గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది. 'గోవిందా.. గోవిందా.. ఏడుకొండలవాడా వెంకటరమణ గోవిందా' అంటూ భక్తులు చేసిన నామస్మరణతో శ్రీవారి గిరులు ఆధ్యాత్మికతతో పులకించిపోయాయి. శ్రావణమాసం చివరి శనివారం స్వామివారిని దర్శించుకుంటే పుణ్యఫలం, మోక్షం లభిస్తుందనే భక్తుల విశ్వాసంతో పెద్ద సంఖ్యలో భక్తులు కొండకు చేరుకున్నారు.

**ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

తెలంగాణ తిరుమల దేవస్థానం ఆలయ ధర్మకర్త, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆలయానికి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో భక్తులకు అందుతున్న సేవలను, దర్శన ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీనివాసుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

**భక్తులకు సేవల్లో తిమ్మాపూర్ యువత, మహిళలు**

భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువత, మహిళలు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, దర్శనం సజావుగా జరిగేలా తమ వంతు సేవలు అందించారు. ఆలయం వరకు భక్తుల రాకపోకల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు. అలాగే ఆలయం నుంచి కొండపైకి భక్తులను తరలించేందుకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**కొండకింద జాతర.. భక్తులకు మహా అన్నదానం**

శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా కొండకింద భారీగా జాతర వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పటిష్ట బందోబస్తు**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బీర్కూర్ పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. బీర్కూర్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా పోలీసులు విధులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ అప్పారావు, బీర్కూర్ తాండా సర్పంచ్ దేవీసింగ్, మాజీ సర్పంచ్ తుకారాం, ఆలయ కమిటీ సభ్యులు నరసరాజు, సత్యనారాయణతో పాటు తిమ్మాపూర్, బీర్కూర్ గ్రామాల పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా తెలంగాణ తిరుమల క్షేత్రం భక్తుల గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది.

# పేదింటికి సంక్షేమ కవచం.. స్మార్ట్ రేషన్ కార్డు!

**కిష్టాపూర్‌లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు -- పోచారం శ్రీనివాస్‌రెడ్డి**

**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 5:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు వివిధ కారణాలతో సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందలేకపోయిన కుటుంబాలను గుర్తించి వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**లబ్ధిదారుల్లో ఆనందం** కిష్టాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు ద్వారా నిత్యావసర సరుకులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు అర్హత పొందే అవకాశం ఉండటంతో కొత్త స్మార్ట్ కార్డులపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. గ్రామస్థాయిలోనే కార్డుల పంపిణీ చేపట్టడంతో లబ్ధిదారులకు సౌకర్యంగా మారింది.

**ప్రజాప్రతినిధులు, నాయకుల హాజరు**

ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ మానెవ్వ గంగొండ, ఎంఆర్ఓ సవాయి సింగ్, సొసైటీ వైస్ చైర్మన్ యమ రాములు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ రఘు శశికాంత్, శ్రీను పటేల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో గ్రామంలో సంక్షేమ పథకాల అమలుకు మరింత ఊతం లభించిందని గ్రామస్థులు తెలిపారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**ఉపాధ్యాయ దినోత్సవంలో వినూత్న కార్యక్రమం**





**బీర్కూర్, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 5:బీర్కూర్** మండలం కిష్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సాధారణంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో పాఠాలు బోధిస్తుండగా, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించే అవకాశం కల్పించారు. విద్యార్థులు ముందుగానే సిద్ధమై ఉపాధ్యాయుల మాదిరిగా తరగతి గదిలోకి ప్రవేశించి పాఠాలు బోధించారు.

విద్యార్థులు బ్లాక్‌బోర్డుపై పాఠాలు రాస్తూ, తోటి విద్యార్థులకు విషయాలను వివరించారు. కొందరు విద్యార్థులు గణితం, విజ్ఞానశాస్త్రం, తెలుగు తదితర అంశాలను బోధించగా, మరికొందరు కథలు, స్ఫూర్తిదాయక విషయాలను వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల బాధ్యత, బోధనలో ఎదురయ్యే సవాళ్లు, విద్యార్థులను అర్థం చేసుకోవాల్సిన విధానం వంటి అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషించడం ద్వారా బోధనపై అవగాహనతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయి" అని తెలిపారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది.

# సర్ హియరింగ్స్‌ను నిబంధనల మేరకు నిర్వహించాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్**



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** అభ్యంతరాలు, క్లెయిమ్‌లను తగిన ధ్రువపత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలి. జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్,ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న హియరింగ్స్ ప్రక్రియపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు వీఆర్వో తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న హియరింగ్స్ ప్రక్రియ, ఇప్పటివరకు స్వీకరించిన అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి అభ్యంతరం, క్లెయిమ్‌ను తగిన ధ్రువపత్రాలతో పాటు ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించి సమర్పించిన ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత రికార్డులను కూడా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. హియరింగ్స్ నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి కేసును నిబంధనల ప్రకారం, సమర్పించిన తగిన ధ్రువపత్రాల ఆధారంగా పరిశీలించి, అర్హతకు అనుగుణంగా సరైన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. హియరింగ్స్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి ఆర్డీవోలు, సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజంపేట ఎస్సైగా భువనేశ్వర్ బాధ్యతలు



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల నూతన ఎస్సైగా భువనేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆముదాల సురేష్ శనివారం రాజంపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై భువనేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకుముందు దేవునిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన భువనేశ్వర్ తన విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారు. ప్రస్తుతం బదిలీపై రాజంపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆముదాల సురేష్ మాట్లాడుతూ.. రాజంపేట మండల ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. రాజంపేట మండలంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సురేష్ ఆకాంక్షించారు. భువనేశ్వర్ తన అనుభవంతో రాజంపేట మండలంలో కూడా ఉత్తమ సేవలు అందించి పోలీస్ శాఖలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు మనకు ఏమిచ్చిందని కాదు.. ఊరికి మనం

ఏమిచ్చామనేదే ముఖ్యం
వ్యాపార రంగంలో రాణిస్తూనే సమాజ సేవలో ముందంజ
పుట్టిన ఇస్రోజీవాడితో పాటు చదువుకున్న గర్గుల్, రంగంపేట గ్రామాల అభివృద్ధికి గౌరు నవీన్ కుమార్ సహకారం
బాడీ ఫ్రీజర్, ఆలయాలు--మసీదుకు టైల్స్, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం..
సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు





**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 సెప్టెంబర్ ప్రజా జ్యోతి**
"మనకు ఊరు ఏం ఇచ్చింది అనేది కాదు.. మనం మన ఊరికి ఏం ఇచ్చాం అనేదే ముఖ్యం" అనే ఆలోచనతో సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త గౌరు నవీన్ కుమార్. వ్యాపార పరంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటూ తన రంగంలో రాణిస్తున్నప్పటికీ పుట్టిన ఊరిపై ఉన్న మమకారాన్ని మాత్రం ఎప్పటికీ మర్చిపోకుండా గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, అవసరమైన వారికి ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలుస్తున్నారు.

గౌరు నవీన్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఒక గ్రామానికే పరిమితం కాకుండా తనకు అనుబంధం ఉన్న ఇస్రోజీవాడి, గర్గుల్, రంగంపేట గ్రామాల వరకు విస్తరించడం విశేషంగా నిలుస్తోంది. పుట్టిన ఊరు తన బాధ్యతగా భావించడంతో పాటు, తాను విద్యాభ్యాసం చేసిన గ్రామం పట్ల కూడా అదే స్థాయిలో ప్రేమ, అభిమానం చూపిస్తూ అక్కడి ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తున్నారు.

**రూ.1.50 లక్షల విలువైన బాడీ ఫ్రీజర్ విరాళం**

ఇస్రోజీవాడి గ్రామంలో ఎవరైనా మృతి చెందిన సమయంలో మృతదేహాన్ని భద్రపరచడానికి అవసరమైన బాడీ ఫ్రీజర్ సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గౌరు నవీన్ కుమార్ గుర్తించారు. ప్రజల అవసరాన్ని అర్థం చేసుకుని సుమారు రూ.1.50 లక్షల విలువైన బాడీ ఫ్రీజర్‌ను గ్రామపంచాయతీకి విరాళంగా అందించారు.

గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు వారి కుటుంబ సభ్యులకు చివరి కార్యక్రమాలు నిర్వహించే వరకు మృతదేహాన్ని భద్రపరచుకోవడానికి ఈ బాడీ ఫ్రీజర్ ఎంతో ఉపయోగపడనుంది. ఒక వ్యక్తి మరణించిన సమయంలో కుటుంబ సభ్యులు ఇప్పటికే విషాదంలో ఉంటారని, అలాంటి సమయంలో వారికి మరింత ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

**ఎల్లమ్మ ఆలయానికి రూ.లక్ష విలువైన టైల్స్**

ఇస్రోజీవాడి గ్రామంలోని ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధికి కూడా గౌరు నవీన్ కుమార్ తన వంతు సహకారం అందిస్తున్నారు. గ్రామంలోని ఎల్లమ్మ ఆలయానికి సుమారు రూ.1 లక్ష విలువైన టైల్స్‌ను అందించారు. ఆలయ ప్రాంగణం అభివృద్ధికి ఇవి ఉపయోగపడేలా సహకారం అందించారు.

అదేవిధంగా గ్రామంలోని మత్తమ్మ ఆలయానికి కూడా టైల్స్‌ను అందించి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి సహకరించడం ద్వారా గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు తన వంతు ప్రోత్సాహం అందిస్తున్నారు.

**మసీదుకు టైల్స్.. అన్ని వర్గాలకూ సమాన ప్రాధాన్యం**

సమాజ సేవలో కులమతాలకు అతీతంగా వ్యవహరిస్తున్న గౌరు నవీన్ కుమార్ ముస్లిం సోదరుల ప్రార్థనా స్థలమైన మసీదుకు కూడా టైల్స్ అందించారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ఐక్యతతో జీవించాలనే ఉద్దేశంతో ప్రతి వర్గానికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. అంబేద్కర్‌కు సంబంధించిన ప్రాంతంలో కూడా అవసరమైన టైల్స్‌ను అందించి అభివృద్ధికి సహకరించారు. దీంతో గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు గౌరు నవీన్ కుమార్ సేవా దృక్పథాన్ని అభినందిస్తున్నారు.

**ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక అండ**

గ్రామంలో ఎవరైనా అనుకోని విధంగా మృతి చెందినప్పుడు వారి కుటుంబాలు తీవ్ర విషాదంతో పాటు ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కొంటున్నాయి. అలాంటి కుటుంబాలను గుర్తించి గౌరు నవీన్ కుమార్ వారికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. తన మిత్రుడు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, కష్ట సమయంలో తాము ఒంటరిగా లేమనే భరోసా కల్పిస్తున్నారు.

గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే స్పందించి తనకు సాధ్యమైనంత మేరకు సహాయం చేయడం గౌరు నవీన్ కుమార్ సేవా కార్యక్రమాల్లో ప్రధానంగా కనిపిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు.

**కాలు విరిగిన షర్ఫోద్దీన్‌కు ఎలక్ట్రిక్ సైకిల్**

ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ముస్లిం సోదరుడు షర్ఫోద్దీన్‌కు కాలు విరిగి నడవడానికి ఇబ్బందులు ఎదురవుతున్న విషయం గౌరు నవీన్ కుమార్ దృష్టికి వచ్చింది. నడవలేని పరిస్థితిలో రోజువారీ అవసరాల కోసం బయటకు వెళ్లడం, ప్రయాణించడం అతనికి కష్టంగా మారింది.

ఈ విషయం తెలుసుకున్న నవీన్ కుమార్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి షర్ఫోద్దీన్‌కు ఎలక్ట్రిక్ సైకిల్‌ను ఇప్పించి అందించారు. దీంతో అతను తన అవసరాల కోసం కొంత సులభంగా ప్రయాణించేందుకు అవకాశం ఏర్పడింది. ఆపదలో ఉన్న వ్యక్తికి అవసరమైన సమయంలో అండగా నిలిచిన నవీన్ కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు.

**చదువుకున్న గర్గుల్ గ్రామాన్ని కూడా మరువకుండా..**

గౌరు నవీన్ కుమార్ సేవా కార్యక్రమాల్లో మరో ప్రత్యేకత ఏమిటంటే.. పుట్టిన ఊరైన ఇస్రోజీవాడితో పాటు తాను చదువుకున్న గర్గుల్ గ్రామాన్ని కూడా మరువకపోవడం. చిన్ననాటి విద్యాభ్యాసంతో తనకు అనుబంధం ఏర్పడిన గర్గుల్ గ్రామాన్ని కూడా తన సొంత గ్రామంగానే భావిస్తూ అక్కడి ప్రజల అవసరాలకు తన వంతు సహకారం అందిస్తున్నారు.

గర్గుల్ గ్రామంలోని నాయి బ్రాహ్మణుల ఆలయానికి టైల్స్‌ను అందించి ఆలయ అభివృద్ధికి సహకరించారు. తాను చదువుకున్న గ్రామంలో తన వంతుగా ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రంగంపేట గ్రామంలోనూ ఆలయాలకు సహకారం**

అలాగే తనకు అనుబంధం ఉన్న రంగంపేట గ్రామంలోని ఆలయాలకు కూడా టైల్స్ అందించి ఆలయాల అభివృద్ధికి సహకరించారు. ఇలా తన పుట్టిన గ్రామంతో పాటు తాను చదువుకున్న గ్రామం, పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తూ తన సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నారు.

**సేవకు రాజకీయాలతో సంబంధం లేదనే నమ్మకం**

గౌరు నవీన్ కుమార్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పరిశీలిస్తే, సేవకు రాజకీయాలు, కులమతాలు, వర్గాలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలనే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. ఆలయాలకు టైల్స్ అందించడం, మసీదుకు టైల్స్ ఇవ్వడం, అంబేద్కర్ ప్రాంతానికి సహకారం అందించడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం, అనారోగ్యం లేదా ప్రమాదం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అవసరమైన సహాయం అందించడం వంటి కార్యక్రమాలు ఇందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు.

**గ్రామాభివృద్ధే తన లక్ష్యమంటున్న నవీన్ కుమార్**

హైదరాబాద్‌లో వ్యాపార రంగంలో ఉంటున్నప్పటికీ తన పుట్టిన గ్రామంతో తన బంధాన్ని కొనసాగిస్తూ, గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తున్నట్లు గౌరు నవీన్ కుమార్ తెలిపారు. గ్రామం నుంచి తాను పొందిన అనుబంధాన్ని తిరిగి గ్రామానికే సేవల రూపంలో అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.

"మనకు ఊరు ఏం ఇచ్చింది అని ఆలోచించడం కంటే.. మనం మన ఊరికి ఏం చేయగలమో ఆలోచించాలి. మన వల్ల ఒక కుటుంబానికి, ఒక వ్యక్తికి, ఒక గ్రామానికి ఉపయోగం కలిగితే అదే నిజమైన సేవ" అనే భావనతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

**భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు**

రాబోయే రోజుల్లో కూడా ఇస్రోజీవాడి గ్రామంతో పాటు తనకు అనుబంధం ఉన్న గర్గుల్, రంగంపేట తదితర గ్రామాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని గౌరు నవీన్ కుమార్ తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆలయాలు, సామాజిక అవసరాలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం వంటి కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.

అలాగే తన మిత్రుడు టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో భవిష్యత్తులోనూ అవసరమైన చోట ప్రజలకు అండగా నిలిచేందుకు కృషి చేస్తామని తెలిపారు.

పుట్టిన ఊరిని మర్చిపోకుండా.. చదువుకున్న ఊరిని సైతం గుర్తుంచుకుని.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ.. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలు అందిస్తున్న గౌరు నవీన్ కుమార్ సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# భక్తి శ్రద్దలతో ఘనంగా దర్గా ఉత్సవాలు.

ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మత గురువులు





**ఎల్లారెడ్డి/నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ -5(ప్రజా జ్యోతి )** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామంలో పీరానే పీర్ గౌసే ఆజం దస్తగీర్ హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ దర్గా ఉత్సవాలు శనివారం భక్తి శ్రద్దలతో, కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఖాన్ ఖాయే ఆబిదుల్ హాష్మీ పీఠాధిపతి హజ్రత్ ముహమ్మద్ షరీఫోద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో దర్గా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ దర్గా ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ ఖాన్ ఖాయే హాష్మీ దర్గా జనషిన్ హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ హుస్సేన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై దర్గా ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఖురాన్ పఠణంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం దర్గా వద్ద గంధం, చాదర్ లను దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఖవ్వాలీ కార్యక్రమమం నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా ఈ ఉర్సు ఉత్సవాలు జరిగాయి. నాగిరెడ్డి పేట మండలంతో పాటు ఎల్లారెడ్డి, లింగంపేట, నిజాంసాగర్, పిట్లం, మెదక్, తదితర మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కు చెందిన సూఫీ హబీబ్ హుస్సేన్ షత్తారి ఉల్ ఖాద్రీ, మాక్లూర్ పీఠాధిపతి సూఫి సయ్యద్ ఎహెసాన్ అలీ,మహ్మద్ అబ్దుల్ కరీం షత్తారీ ఉల్ ఖాద్రీ, సూఫీ మహ్మద్ అబ్దుల్ రషీద్ షత్తారీ ఉల్ ఖాద్రీ ,మహ్మద్ అబ్దుల్ వజాహత్, మహ్మద్ ఖాజా మియా, మండల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అన్మాల రవళి

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న సేవలకు గుర్తింపు



కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన అన్మాల రవళి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం గాంధారి మండలంలోని ఎంపీపీఎస్ మేడిపల్లి పాఠశాలలో ఎస్‌జీటీ (ఇంగ్లీష్)గా విధులు నిర్వహిస్తున్న రవళి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, బోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, వారికి సులభమైన పద్ధతుల్లో పాఠ్యాంశాలను బోధిస్తూ, చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు రవళి చేస్తున్న కృషికి గుర్తింపుగా బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపిక చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఆమె చూపుతున్న చొరవను పలువురు అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేయడంతో పాటు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఉపాధ్యాయురాలిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది వేయడంలో రవళి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డుకు ఎంపికైన సందర్భంగా శనివారం అన్మాల రవళిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం గ్రామానికే గర్వకారణమని వారు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో మరింత ఉత్సాహంతో పనిచేసి, భవిష్యత్తులో కూడా ఎన్నో విజయాలు సాధించాలని గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. అన్మాల రవళికి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు రావడం పట్ల గ్రామంలో హర్షం వ్యక్తమైంది.

# చిన్నమల్లారెడ్డి జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** చిన్నమల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) బాలుర పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాలలో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల గొప్పతనాన్ని, విద్యార్థుల జీవితాల్లో వారు పోషిస్తున్న కీలక పాత్రను స్మరించుకున్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, మంచి నడవడి వంటి అనేక అంశాలను నేర్పుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయుల పట్ల తమకున్న గౌరవం, అభిమానం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థికి పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఉన్నత విలువలను అలవర్చుతారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను పాటించి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధన కోసం కష్టపడి చదవాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టే విధంగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులందరూ సమష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే తమకు ముఖ్యమని, ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక అంశాలపై కూడా అవగాహన పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడేలా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి, ఉపాధ్యాయులు సాయి రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రవీణ్ కుమార్, రామకృష్ణ, గోపాల్, రాజ్యలక్ష్మి, సుశీల, ఉమాదేవి, శివరాజు, సత్యనారాయణ, సీఆర్పీలు చిరంజీవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా కొనసాగింది. ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు వారిని అభినందించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, విద్య పట్ల ఆసక్తిని మరింత పెంపొందించే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా కొబ్బరికాయ కొట్టి భూమి పూజా చేశారు.మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధి, సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. మహిళా సంఘ భవన నిర్మాణం ద్వారా గ్రామ మహిళలకు మరింత ఉపయోగకరమైన వేదిక అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోనీ ప్రకాష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ రవీందర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బోర్ మోటార్ కేబుల్ వైర్ల దొంగల ముఠా అరెస్ట్

**సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించిన భిక్నూర్ పోలీసులు --**

**నలుగురు నిందితుల అరెస్ట్**



**భిక్నూర్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** వ్యవసాయ పొలాల్లో బోర్ మోటార్ల కేబుల్ వైర్లను రాత్రి వేళల్లో దొంగిలిస్తూ, వాటి నుంచి రాగి తీగలను వేరు చేసి స్క్రాప్ దుకాణాల్లో విక్రయిస్తున్న ముఠాను భిక్నూర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం, ఇతర ఆధారాలను విశ్లేషించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు భిక్నూర్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ తెలిపారు. అంతంపల్లి గ్రామానికి చెందిన జీడి భీమయ్యకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉంది. తన పొలంలోని గదిలో బోర్ మోటార్ స్టార్టర్ బాక్స్‌ను ఉంచి ప్రతిరోజూ పరిశీలించేవాడు. ఈ క్రమంలో సెప్టెంబర్ 3న సాయంత్రం సుమారు 5.30 గంటలకు పొలానికి వెళ్లి బోర్ మోటార్ స్టార్టర్ బాక్స్‌ను పరిశీలించి గదికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం 6 గంటలకు పొలానికి వెళ్లి చూడగా గది తాళం పగులగొట్టి ఉండటంతో పాటు స్టార్టర్ బాక్స్‌కు సంబంధించిన కేబుల్ వైర్లు, బోర్ మోటార్ కేబుల్ వైర్లను కట్ చేసి దొంగిలించినట్లు గుర్తించాడు. పరిసర ప్రాంతాల్లోని మరికొన్ని వ్యవసాయ పొలాల్లో కూడా బోర్ మోటార్ కేబుల్ వైర్లు దొంగిలించబడినట్లు గుర్తించిన రైతులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ నరేష్, ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజీతో పాటు సాంకేతిక ఆధారాలను పరిశీలించిన పోలీసులు కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించారు.

రాత్రివేళల్లో పొలాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు

విచారణలో నిందితులు పరస్పరం పరిచయమై వ్యవసాయ పొలాల్లోని బోర్ మోటార్ కేబుల్ వైర్లను రాత్రి సమయంలో దొంగిలించి, వాటిని కాల్చి రాగి తీగలను వేరు చేసి స్క్రాప్ దుకాణాల్లో విక్రయించడం ద్వారా డబ్బు సంపాదించాలని పథకం వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఉగ్రవాయి గ్రామం, బస్వాపూర్ గ్రామ శివారు, అంతంపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో బోర్ మోటార్ కేబుల్ వైర్లను దొంగిలించినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.

నిందితుల పాత్ర

ఏ 3 బిచగాని అలియాస్ అండాసి శ్రీకాంత్ -- ఇనుప రాడ్ సహాయంతో పొలంలోని గదికి ఉన్న తాళాన్ని పగులగొట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఏ 4 బంటు రామ్ చరణ్ -- స్టార్టర్ కేబుల్‌తో పాటు బోర్ మోటార్ వద్ద ఉన్న కేబుల్ వైర్లను కట్టర్‌తో కట్ చేసినట్లు వెల్లడైంది.

ఏ 1 బోరెడ్డి నరేందర్ రెడ్డి, ఏ 4 బంటు రామ్ చరణ్ -- పక్కనున్న వ్యవసాయ పొలాల్లోని బోర్ మోటార్ కేబుల్ వైర్లను కట్ చేసి దొంగిలించినట్లు విచారణలో తేలింది.

ఏ 2 మోహన్ అలియాస్ బైరాం మోహన్ అలియాస్ రాజు -- దొంగిలించిన కేబుల్ వైర్లను కాల్చి వాటిలోని రాగి తీగలను వేరు చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు అరెస్ట్ పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులను బోరెడ్డి నరేందర్ రెడ్డి, మోహన్ అలియాస్ బైరాం మోహన్ అలియాస్ రాజు, బిచగాని అలియాస్ అండాసి శ్రీకాంత్, బంటు రామ్ చరణ్‌గా గుర్తించారు. దొంగిలించిన కేబుల్ వైర్ల నుంచి వేరు చేసిన రాగి తీగలను స్క్రాప్ షాపులో విక్రయించి వచ్చిన డబ్బును నలుగురూ పంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

అనంతరం భిక్నూర్ ప్రాంతంలో మరిన్ని బోర్ మోటార్ కేబుల్ వైర్లను దొంగిలించేందుకు వెళ్తున్న సమయంలో భిక్నూర్ బస్టాండ్ వద్ద నిందితులు పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా కేబుల్ వైర్ల దొంగతనాలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.

పలు వస్తువులు స్వాధీనం

నిందితుల నుంచి దొంగిలించిన కేబుల్ వైర్ల నుంచి వేరు చేసిన రాగి తీగలు, కేబుల్ వైర్లను కట్ చేసేందుకు ఉపయోగించిన కట్టర్లు, గది తాళం పగులగొట్టేందుకు ఉపయోగించిన ఇనుప రాడ్, మొబైల్ ఫోన్, కేబుల్ వైర్లను కాల్చేందుకు ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులను అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టి గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవసాయ పొలాల్లోని బోర్ మోటార్లు, కేబుల్ వైర్ల విషయంలో రైతులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని భిక్నూర్ పోలీసులు సూచించారు. పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు సంచరిస్తున్నట్లు కనిపించినా, బోర్ మోటార్లు లేదా కేబుల్ వైర్ల విషయంలో అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కామారెడ్డి సి సి ఎస్ సిబ్బంది, భిక్నూర్ సీఐ నరేష్, ఎస్ఐ అనిల్‌తో పాటు పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. జజూ కామారెడ్డి కానిస్టేబుళ్లు స్వామి, మైసయ్య, చేతన్, శ్రీకాంత్, భిక్నూర్ పోలీస్ కానిస్టేబుళ్లు సంగమేశ్వర్, సేవ్య, కిషన్, శ్రీకాంత్ దర్యాప్తులో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.

# మొరం తవ్వకాలు, నంబర్ ప్లేట్ లేని టిప్పర్లపై చర్యలు తీసుకోవాలి

**విద్యార్థులు, పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం..**

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**చర్యలు తీసుకోకుంటే కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన**

**కమ్యూనిస్టు, కార్మిక, రైతు, ప్రజా సంఘాల హెచ్చరిక**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా పరిధిలోని శివార్, షాబ్దీపూర్, రామేశ్వర్‌పల్లి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న మొరం తవ్వకాలు, నంబర్ ప్లేట్‌లు లేకుండా తిరుగుతున్న టిప్పర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భారీ టిప్పర్ల రాకపోకలు కొనసాగుతుండటంతో విద్యార్థులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ కళాశాలలు, పాఠశాలలకు వెళ్లి తిరిగి వచ్చే విద్యార్థులు ఈ భారీ వాహనాల కారణంగా భయాందోళనలకు గురవుతున్నారని, గతంలో కూడా టిప్పర్ల ఢీకొన్న ఘటనల్లో పలువురు విద్యార్థులు, పేద ప్రజలు గాయపడి ఆస్పత్రుల పాలయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల అనంతరం బాధిత కుటుంబాలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తులు ప్రమాదాలకు గురైతే వారి జీవనోపాధి కూడా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్‌లు లేకుండా టిప్పర్లు తిరగడం, అధిక వేగంతో ప్రయాణించడం, మొరం తరలింపులో నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి వాహనాలను గుర్తించి వాటి పత్రాలు, అనుమతులు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల ఫిట్‌నెస్ తదితర అంశాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు, తహసీల్దార్, ఆర్డీవో స్థాయి అధికారులు ఈ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే అక్రమ మొరం తవ్వకాలు, అనుమతులు లేని తరలింపులు, నంబర్ ప్లేట్‌లు లేని టిప్పర్ల రాకపోకలు కొనసాగుతున్నాయని వారు విమర్శించారు. అంతేకాకుండా, అక్రమ తవ్వకాలు, టిప్పర్ల రాకపోకలను ప్రశ్నించే బాధిత కుటుంబాలను కొందరు బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల అండదండలతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందని వారు ఆరోపిస్తూ, ఈ ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి శివార్, షాబ్దీపూర్, రామేశ్వర్‌పల్లి ప్రాంతాల్లో జరుగుతున్న మొరం తవ్వకాలు, టిప్పర్ల రాకపోకలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా మొరం తవ్వుతున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు, నంబర్ ప్లేట్‌లు లేని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న టిప్పర్లను సీజ్ చేయాలని కోరారు. విద్యార్థులు, ప్రజల భద్రత కోసం ప్రమాదకర ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన టిప్పర్ల రాకపోకలను నియంత్రించడంలో అధికారులు విఫలమైతే కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు హెచ్చరించారు. ప్రమాదాల్లో నష్టపోయిన కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పటేల్ అనిల్

**విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధిలో విశేష కృషికి గుర్తింపు**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన పటేల్ అనిల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై పురస్కారం అందుకున్నారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని సరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్ జి టి)గా విధులు నిర్వహిస్తున్న అనిల్ విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా భావిస్తూ అనిల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. సాధారణ బోధనా పద్ధతులతో పాటు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వినూత్న బోధనా విధానాలను అవలంబిస్తూ, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అధికారులు గుర్తించారు. విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మకత, ఆలోచనా శక్తి, నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయంగా నిలిచింది. పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా వివిధ విద్యా, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిపై నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఆయన చేస్తున్న సేవలకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించింది.

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పటేల్ అనిల్‌ను అభినందించారు. ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందిస్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును




తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి బాధ్యతాయుతమైన వృత్తిలో అనిల్ తన సేవలను సమర్థవంతంగా అందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పురస్కారం పటేల్ అనిల్‌కు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్తులో విద్యార్థుల అభ్యున్నతికి మరింత అంకితభావంతో పనిచేసేందుకు స్ఫూర్తినిస్తుందని మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న అనిల్‌కు రాజంపేట మండల ప్రజలు, సరంపల్లి గ్రామస్థులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందిన పటేల్ అనిల్‌ను పలువురు అభినందిస్తూ, ఆయన సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా మహా అన్నదానం

**శ్రావణ చివరి శనివారం భక్తులకు అన్నప్రసాద వితరణ**

**నవ్యశ్రీ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకులు బోగుడమీది శ్యామ్ దంపతుల సేవాభావం**

**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 5:** శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బీర్కూర్ గ్రామానికి చెందిన నవ్యశ్రీ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకులు బోగుడమీది శ్యామ్ దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో ఉదయం నుంచే శ్రీ కోదండ రామాలయానికి భక్తుల రాక కొనసాగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. స్వామివారి దర్శనం అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులకు నిర్వాహకులు ప్రేమపూర్వకంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోగుడమీది శ్యామ్ మాట్లాడుతూ, శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా శ్రీ కోదండ రాముడి సన్నిధిలో అన్నదానం నిర్వహించే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భక్తులకు, గ్రామస్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా స్వామివారి సేవలో తమ వంతు భాగస్వామ్యం కల్పించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్నదానం భారతీయ సంస్కృతిలో ఎంతో విశిష్టమైన సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన రీతిలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమానికి హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు నిర్వాహకులు బోగుడమీది శ్యామ్ దంపతులను అభినందించారు. భక్తుల సహకారం, గ్రామస్తుల భాగస్వామ్యంతో శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకం

**వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ**




**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, సేవాభావం, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఎం శ్రీ బాలికల పాఠశాలలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో మార్గదర్శకులుగా నిలుస్తూ, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని విద్యార్థులు తమ వ్యాసాల్లో వివరించారు. సమాజ అభివృద్ధికి అవసరమైన విలువలు, బాధ్యత, నైతికత, క్రమశిక్షణ వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి సృజనాత్మక పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, రచనా నైపుణ్యం, విషయ పరిజ్ఞానం పెరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించిన శ్రీరామ్ వెంకటేష్‌ను అభినందించారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో సేవాభావం, ఆత్మీయత, పరస్పర గౌరవం, సమానత్వం వంటి విలువలను పెంపొందించేందుకు ఆచార్యులు అందించిన సందేశాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకుంటూ విద్యార్థుల్లో వారి పట్ల గౌరవభావాన్ని మరింత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా తమలోని సృజనాత్మకతను వెలికితీసి వివిధ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన స్వాతి, విజ్ఞాన్, లావణ్య శ్రావణిలకు నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవజ్యోతి దినపత్రిక రిపోర్టర్ సాయి మణికంఠ, ఉపాధ్యాయులు రఘు, రమణయ్య, రవికిరణ్, మాధవి, రామలక్ష్మి, శ్వేతలక్ష్మితో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## మామ గారి ఆస్తులు అమ్మకం..

**హైదరాబాద్ :** మేఘా.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. మనదేశంలోని ప్రధాన రాష్ట్రాల్లోనే కాదు.. ఏకంగా 20 దేశాలలో కార్యకలాపాలు సాగిస్తోంది. కొన్ని దశాబ్దల క్రితం ఒక సాధారణ పైపుల కంపెనీగా ప్రారంభమైంది మేఘా కంపెనీ. పిచ్చిరెడ్డి.. ఆయన మేనల్లుడు కృష్ణారెడ్డి ఈ కంపెనీని నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా(న్ఫ్రా) రంగంలో ఈ కంపెనీ తిరుగులేని స్థాయిలో ఉంది. 2024 ఎన్నికలకు ముందు దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన కంపెనీల జాబితాలో ఈ సంస్థ రెండవ స్థానంలో ఉంది. కాళేశ్వరం.. పోలవరం హెడ్ వర్క్స్.. జోజిలా అండర్ టన్నెల్.. ఇంకా అనేక రకాల పనులను ఈ కంపెనీ చేపడుతోంది. కృష్ణారెడ్డికి ఇద్దరు కుమారులు. భార్య సుధా రెడ్డి కూడా వ్యాపారంలో ఉన్నారు. ఇటలీలో ఆయిల్ రిగ్గింగ్.. డిఫెన్స్ రంగంలో పరికరాల తయారీ.. ఇంకా అనేక విభాగాలలో కృష్ణారెడ్డి కుమారులు వ్యాపారాలు చేస్తున్నారు. సుధా రెడ్డి కూడా ఫ్యాషన్ ఐకాన్ గా ఉన్నారు. పిచ్చిరెడ్డికి వారసులు లేరు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. పైగా ఈ కంపెనీలో ఉన్న 43 శాతం వాటాను అమ్మాలని.. ఆ బాటను అమ్మితే వచ్చే డబ్బును ఇద్దరి కుమార్తెలకు సమానంగా పంచాలని.. 65 సంవత్సరాలకు మించిన వయసులో ఉన్న తాను హాయిగా రెస్టు తీసుకోవాలని పిచ్చి రెడ్డి అనుకుంటున్నట్టు తెలుస్తోంది.ఈ కంపెనీలో కృష్ణారెడ్డికి ప్రస్తుతం 51 శాతం వాటా ఉంది. మిగతా వాటాను కూడా కొనుగోలు చేస్తే కృష్ణారెడ్డి ఈ కంపెనీకి పూర్తిస్థాయిలో యజమానిగా మారిపోతారు. పిచ్చిరెడ్డి సంబంధించిన వాటాను కొనుగోలు

# కిరాణా దుకాణంలో రాత్రివేళ చోరీ..

మహిళా నిందితురాలు అరెస్ట్
చోరీ సొత్తు స్వాధీనం..
కేసును ఛేదించిన సదాశివనగర్ పోలీసులు
సీసీ కెమెరాలు, సాంకేతిక సమాచారంతో నిందితురాలిని గుర్తింపు

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్రియాల్ గ్రామంలో కిరాణా దుకాణంలో జరిగిన చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. దుకాణం తాళం పగులగొట్టి కిరాణా సామగ్రి, నగదు అపహరించిన ఘటనలో కుప్రియాల్ గ్రామానికి చెందిన ఓ మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి చోరీకి గురైన కిరాణా సామగ్రితో పాటు రూ. 1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ వెల్లడించారు. కుప్రియాల్ గ్రామానికి చెందిన చౌకి రామచంద్రం (63) గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ నెల 31న సాయంత్రం దుకాణానికి తాళం వేసి కుటుంబ కార్యక్రమం నిమిత్తం బయటకు వెళ్లారు. అనంతరం సెప్టెంబర్ 3న ఉదయం దుకాణానికి తిరిగి వచ్చి చూడగా దుకాణం తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. లోపల పరిశీలించగా పలు రకాల కిరాణా సరుకులతో పాటు నగదు కూడా కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. పరిసర



ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, స్థానికంగా సేకరించిన సమాచారాన్ని సమన్వయం చేసుకుంటూ దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 5న కుప్రియాల్ గ్రామానికి చెందిన సమాల గంగామణి అలియాస్ మానెవ్వ (42) అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో మహిళా పోలీస్ సిబ్బంది సహకారంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో కిరాణా దుకాణం తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి పలు రకాల సరుకులతో పాటు నగదును చోరీ చేసినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

నిందితురాలు చూపించిన ప్రదేశంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి చోరీకి గురైన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో 5 కిలోల చక్కెర, వివిధ రకాల సబ్బులు, సంతూర్ సబ్బులు, డిటర్జెంట్లు, పారాచూట్ కొబ్బరి నూనె, కాల్గేట్, మైక్రాన్ సబ్బులు, సాఫ్ట్ టచ్ వాష్ తదితర కిరాణా సామగ్రితో పాటు రూ. 1,000 నగదు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి కామారెడ్డి గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

పోలీసు సిబ్బందికి అభినందనలు కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితురాలిని గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్, పోలీస్ సిబ్బందిని ఎల్లారెడ్డి డీఎస్పీ అభినందించారు. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక సమాచారాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని కేసును ఛేదించిన పోలీసుల పనితీరును ప్రశంసించారు. భద్రతా చర్యలు తీసుకోవాలి

దుకాణాలు, ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ప్రజలు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సదాశివనగర్ పోలీసులు సూచించారు. విలువైన వస్తువులు, నగదును భద్రంగా ఉంచుకోవడంతో పాటు వీలైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన సయ్యద్ నబియా సుల్తానాకు సన్మానం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ప్రతిభావంతురాలు సయ్యద్ నబియా సుల్తానా అరుదైన ఘనత సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచిందని ఎల్లారెడ్డి ముస్లిం మత పెద్దలు అన్నారు. మల్లారెడ్డి యూనివర్సిటీలో 36 గంటల పాటు నిర్వహించిన 'ఏజెంటిక్ ఏఐ హ్యాకథాన్–2025' లో 2,089 మందితో కలిసి పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామిగా నిలిచినందుకు గాను ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నబియా సుల్తానాను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వకంగా అభినందించారు. ఆమె సాధించిన ఈ విజయం కేవలం కుటుంబానికే కాకుండా ఎల్లారెడ్డి ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఎల్లారెడ్డి నేలపై పుట్టి ప్రపంచ రికార్డు పుటల్లో చోటు సంపాదించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం ఎల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ గయాజుద్దీన్, ఉపాధ్యక్షులు సయ్యద్ మీర్, ముక్రమ్ అలీ, ప్రధాన కార్యదర్శి అజీజుర్ రెహమాన్, జాయింట్ సెక్రటరీలు అహ్మద్ పాషా, హబీబ్ జానీ, సభ్యులు ఎండి నయీమ్, సమీర్, హఫీజ్ రఫీఖుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ప్రయోజనకరంగా మారిందని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, 6వ వార్డు కౌన్సిలర్ నిట్టు గంగాధర్‌రావు అన్నారు. ప్రభుత్వ సహకారంతో నిర్మించిన పక్కా ఇళ్ల ద్వారా నిరుపేద కుటుంబాలకు భద్రతతో పాటు గౌరవప్రదమైన జీవనం అందుతుందని వారు పేర్కొన్నారు. శనివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, వార్డు కౌన్సిలర్ నిట్టు గంగాధర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇంటిని పరిశీలించి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించి, వారు ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధితో పాటు పేద ప్రజల సంక్షేమానికి మున్సిపల్ పాలకవర్గం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆమె తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్డు కౌన్సిలర్ నిట్టు గంగాధర్‌రావు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించడంతో వారి జీవితాల్లో భరోసా ఏర్పడుతుందని అన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంలో అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల సంక్షేమం, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కావడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం



వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన సహకారంతో సొంతింటి కల నెరవేరిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తూరి పెద్ద సాయిలు, పాల్వంచ దేవేందర్, పోలు రాజయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాయిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పాఠశాల సిబ్బందికి ఘన సన్మానం



కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పుతూ భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందిస్తారని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని విద్యార్థులు, గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు రోటరీ అవార్డులు కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను గుర్తించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున, జిల్లా సైన్స్ అధికారి సిద్దిరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను రోటరీ అవార్డులతో సత్కరించారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను అతిథులు, రోటరీ ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు సబ్బాని కృష్ణహరి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పాఠ్యాంశాలను బోధించడంతో పాటు



విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, నైపుణ్యాలు, జ్ఞానం పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి బాధ్యతగల, ఉత్తమ పౌరులను అందించడంలో ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం, వారి లక్ష్యాలను చేరుకునేలా మార్గనిర్దేశం చేయడం ఉపాధ్యాయుల బాధ్యతగా కొనసాగుతోందన్నారు. ఉపాధ్యాయుల సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, విద్యారంగానికి వారు చేస్తున్న సేవలకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులతో సత్కరించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించి, విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న మరింత మంది ఉపాధ్యాయులను గుర్తించి సత్కరిస్తామని రోటరీ క్లబ్ అధ్యక్షులు సబ్బాని కృష్ణహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి బైరయ్య, ప్రోగ్రాం చైర్మన్ కమ్మరి భాస్కర్, రోటరీ సభ్యులు బాలకిషన్, లక్ష్మీనర్సింలు, ధనుంజయ, డాక్టర్ విజయ్‌కుమార్, కాశీనాథం, నాగు, బత్తిలి నాగభూషణం, వెంకటేశం తదితర రోటరీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రోటరీ క్లబ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు


# ఉగ్రవాయిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పాఠశాల సిబ్బందికి ఘన సన్మానం




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పుతూ భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందిస్తారని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని విద్యార్థులు, గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 76 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి: ఎంఈఓ ఎల్లయ్య

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 76 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు, మెమొంటోలు, శాలువాలు, పూలదండలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరూ ఈ గుర్తింపును మరింత బాధ్యతగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. అవార్డు పొందిన ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో పనిచేస్తూ, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. కామారెడ్డి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విషయంలో మండలాన్ని ముందంజలో నిలపాలని ఎంఈఓ ఎల్లయ్య పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలో సృజనాత్మకతను పెంపొందించేలా బోధన సాగించాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు లభించిన ఈ గుర్తింపు ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ బాధ్యులు స్వామి, రమేష్, కృష్ణారావు, సీఆర్పీలు చిరంజీవి, రాములు, బాలయ్య, కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 76 మందిని ఈ సందర్భంగా అభినందించారు.



# మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ మృతి

ఆయన మృతి పట్ల పలువురు నాయకుల దిగ్భాంతి




**డోంగ్లి సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** మద్నూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు మండల ప్రజలు ద్విగ్భాంతి వ్యక్తం చేశారు. మృతుడు ప్రజ్ఞ కుమార్ ఎంపీపీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో ఎంపీపీగా కొనసాగారు. ఆయన ఎంపీపీ గా ఉన్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నారు. జుక్కల్ ఎమ్మెల్యేగా అరుణాతార కొనసాగిన కాలంలో చిన్న వయస్సులోనే ఎంపీపీ పదవి సాధించడం అప్పట్లో ప్రజ్ఞకుమార్ చిన్న వయసులోనే ఎంపీపీ కావడం ఆయనకు ప్రతి ఒక్కరు అభినందించారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ శనివారం అకాల మరణం చెందడం బంధుమిత్రులకు వివిధ పార్టీల నాయకులకు మండల ప్రజలకు దిగ్బంతిని కలిగించింది. ఆయన మృతి పట్ల పలువురు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

# సారంపల్లిలో ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన సారంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎ. అజయ్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. వార్డు కౌన్సిలర్ నిట్టు గంగాధర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అజయ్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నిట్టు గంగాధర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సారంపల్లి ప్రభుత్వ పాఠశాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎ. అజయ్ ఎంపిక కావడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆయన సూచించారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఎ. అజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 'అమ్మ ఆదర్శ కమిటీ' అధ్యక్షురాలు సుజాత, నాయకులు కొత్తూరి పెద్ద సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు సుధారాణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం వాసికి ప్రశంసా పత్రం




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి )**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేను సైతం రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవితల పోటీల్లో ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన కవి సంతోష్ కుమార్ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉపాధ్యాయ – ఆదర్శ గురువు అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో ఎల్లారెడ్డి మండలం, రుద్రారం గ్రామానికి చెందిన కవి సింగీతం సంతోష్ కుమార్ తన కవితతో ప్రతిభ కనబరిచినందుకు గాను ఆన్ లైన్ ద్వారా ప్రశంసా పత్రం లభించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ ను గ్రామ ప్రజలు, తోటి కవులు, కళాకారులు, అభిమానులు అభినందించారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని మనోజ్ఞ



**సదాశివనగర్, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్: మండలంలోని సదాశివనగర్ గ్రామానికి చెందిన విద్యార్థిని ఎల్లగారి మనోజ్ఞ ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చింది. ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకు సాధించిన ఆమెకు తొలి విడత కౌన్సెలింగ్‌లో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు లభించింది. చిన్ననాటి నుంచే వైద్య రంగంపై ఆసక్తి పెంచుకున్న మనోజ్ఞ.. భవిష్యత్తులో వైద్య వృత్తి ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. ఎంబీబీఎస్‌లో సీటు సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదివినట్లు ఆమె తెలిపింది. తన కృషికి తగిన ఫలితంగా ఎంసెట్‌లో మంచి ర్యాంకు రాష్ట్ర స్థాయిలో 3584 సాధించడంతో తొలి విడత కౌన్సెలింగ్‌లోనే సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు దక్కిందని పేర్కొంది. వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి ముఖ్యంగా పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి నాణ్యమైన వైద్యం అందించడమే తన ప్రధాన లక్ష్యమని మనోజ్ఞ తెలిపారు. వైద్యం కేవలం వృత్తి మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. తన విజయానికి తల్లిదండ్రులు శంకర్, పల్లవిల ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉందని మనోజ్ఞ తెలిపారు. చదువులో ఎప్పటికప్పుడు తనను ప్రోత్సహిస్తూ, లక్ష్య సాధనకు అండగా నిలిచిన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సదాశివనగర్ గ్రామానికి చెందిన విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించడంపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేశారు. మనోజ్ఞను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





ఎల్లారెడ్డి, సెప్టెంబర్ –5(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఈ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. వినయం, విలువలతో కూడిన విద్య ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థానంలో ఉంచుతుందని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన సూచనలను పాటిస్తూ చదివితే ఉన్నత విద్యలో రాణించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు అధ్యాపకులందరికీ బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. చంద్రకాంత్, టీఎస్కేసీ సమన్వయకర్త శివకుమార్, సైన్స్ ఇంచార్జ్ డాక్టర్ బి. అరుణ్ కుమార్, అధ్యాపకులు నాగనిక, డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దిరాజు, కృష్ణ ప్రసాద్, డాక్టర్ గోదావరి, శశిధర్, జి. రాణి, ఎస్. చంద్రకాంత్, సురేష్ రెడ్డి, సంగీత, స్వప్న, మహమూద్, నరేష్, లక్ష్మణ్, పవన్ కుమార్, వసంతలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీపై అగ్నిమాపక అధికారి

## రేణిగుంట సుధాకర్‌కు ఘన సన్మానం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి రేణిగుంట సుధాకర్ తెలంగాణ స్టేట్ ట్రైనింగ్ సెంటర్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో అగ్నిమాపక అధికారిగా రేణిగుంట సుధాకర్ అందించిన సేవలు అభినందనీయమని అన్నారు. అగ్నిప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల భద్రత కోసం అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. బదిలీపై తెలంగాణ స్టేట్ ట్రైనింగ్ సెంటర్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న రేణిగుంట సుధాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటి ప్రసాద్, ఇమ్రాస్, పండు శ్రీకాంత్ రాహుల్ ఉన్నారు.

# లబనా తాండల్లో ఘనంగా బాలాజీ పండుగ

సంప్రదాయ దుస్తుల్లో ఖేల్‌ఖుద్ నృత్యాలు.. ప్రత్యేక పూజలు






**గాంధారి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చేద్మల్ తాండ, నేరల్ తాండ, చందా నాయక్ తాండ తదితర లబనా తాండల్లో శనివారం శ్రీ బాలాజీ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి అనంతరం లబనా సమాజ సంప్రదాయం ప్రకారం బాలాజీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని లబనా నాయకులు తెలిపారు. పండుగ సందర్భంగా గోధుమ పిండి, బెల్లం, నెయ్యితో మాళ్‌పూరి తయారు చేసి బాలాజీకి నైవేద్యంగా సమర్పించారు. మహిళలు, పురుషులు ఉపవాసం ఉండి సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించారు. అనంతరం లబనా భాషలో హారతి పాటలు పాడుతూ నంగర వాయిద్యాలతో సంప్రదాయ దుస్తులు ధరించి ఖేల్‌ఖుద్ నృత్యాలు చేశారు. బాలాజీ పండుగ రోజున తాండ నాయక్ ఇంటి వద్ద గురునానక్, జై జగన్నాథ్, టేక్ బహదూర్ తదితర దేవుళ్ల జెండాలను ఆవిష్కరించడం లబనా సమాజంలో ప్రత్యేక సంప్రదాయంగా కొనసాగుతోంది. అలాగే కొన్ని కుటుంబాల్లో జన్మాష్టమి అనంతరం బాల్ భోగ్ కార్యక్రమం నిర్వహించిన తర్వాతే బాలాజీ పండుగను జరుపుకుంటారని తెలిపారు. చందా నాయక్ తాండలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు, మాజీ ఎంపీపీ రాధా–బాల్‌రామ్ నాయక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. చేద్మల్ తాండలో మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు లబనా సంప్రదాయ దుస్తులు ధరించి హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా తాండల్లో లబనా నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధారి ఉపాధ్యాయురాలికి జాతీయ స్థాయి అరుదైన గౌరవం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**గాంధారి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)** విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తూ వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందిస్తున్న గాంధారి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవానీకి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఆమె జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారానికి ఎంపికై గాంధారి మండలానికి విశిష్ట గుర్తింపు తీసుకొచ్చారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా భవానీ ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆసక్తి, అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఆమె అనుసరిస్తున్న వినూత్న బోధనా విధానాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ ఏడాది జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన ఏకైక మహిళా ఉపాధ్యాయురాలిగా భవానీ నిలవడం విశేషం. మారుమూల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆమె చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. గాంధారి మండలం నుంచి జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ పురస్కారం దక్కడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. భవానీ సాధించిన ఘనతతో గాంధారి మండలంతో పాటు ఉమ్మడి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు భవానీని అభినందించారు.

# గర్గుల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**చీ కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని




ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానం ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ సందర్భంగా గర్గుల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు సీఆర్పీలు రాములు, చిరంజీవి వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఒకరినొకరు అభినందించుకుంటూ విద్యారంగ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.
ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, సీఆర్పీలు రాములు, చిరంజీవి, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతలను సన్మానించిన పైడి ఎల్లారెడ్డి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ –5(ప్రజా జ్యోతి )** బీజేపీ జాతీయ సెల్స్ సంయుక్త సమన్వయకర్తగా నూతన బాధ్యతలు చేపట్టిన విష్ణువర్ధన్ రెడ్డిని హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పార్టీలో విష్ణువర్ధన్ రెడ్డి దక్కిన జాతీయ స్థాయి బాధ్యతను డా. పైడి ఎల్లారెడ్డి ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇరువురు నేతలు తెలంగాణలో బీజేపీ పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థుల్లో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం, అధిక స్క్రీన్ టైమ్‌పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పిల్లలను కేవలం చదువులోనే కాకుండా వారి ప్రవర్తన, రోజువారీ జీవితం, ఆసక్తులు, అలవాట్ల పరంగా కూడా గమనించాలని చెప్పారు. క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులతో ప్రధాని మోదీ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిల్లల భవిష్యత్తు, విద్యా విధానం, డ్రగ్స్, స్క్రీన్ టైమ్ వంటి అంశాలపై వారితో చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన వీడియోను శనివారం విడుదల చేశారు. "ఉపాధ్యాయులు పుస్తకాలు, సిలబస్‌కే పరిమితం కాకుండా విద్యార్థుల జీవితాల్లో భాగం కావాలి. పిల్లల్లో సహజంగా ఉండే ఆసక్తి, తెలుసుకోవాలనే కుతూహలాన్ని గుర్తించి దాన్ని సరైన దిశలో మళ్లించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పిల్లల బాల్యాన్ని కోల్పోకుండా చూడటం ఉపాధ్యాయులు చేయగలిగే అతిపెద్ద సేవ. తరగతి గదిలో పాఠాలను మరింత ఆసక్తికరంగా మార్చేందుకు సృజనాత్మక పద్ధతులను అనుసరించాలి. విద్యార్థుల అకడమిక్ పనితీరును మాత్రమే ప్రామాణికంగా తీసుకోకూడదు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు కనిపిస్తున్నాయా? వారి రోజువారీ జీవితం ఎలా ఉంది? అనే విషయాలను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలి. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో పిల్లలపై తల్లిదండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యుల పర్యవేక్షణ కూడా ఉండేది. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్న నేపథ్యంలో విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర మరింత పెరిగింది."

**డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి**

కొన్ని పెద్ద నగరాలు, విశ్వవిద్యాలయాల్లో మాదకద్రవ్యాల సమస్యను గుర్తించడం కష్టంగా మారుతోందని మోదీ అన్నారు. ఎవరు ఎవరికి ఏం ఇస్తున్నారో తెలుసుకోవడం కూడా కష్టమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులే డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. అదే సమయంలో ఏ విద్యార్థి ప్రవర్తనలోనైనా ఆకస్మిక మార్పులు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిశితంగా పరిశీలించాలని చెప్పారు.

**'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'**

విద్యార్థుల్లో అధిక స్క్రీన్ టైమ్ మరో ప్రధాన సమస్యగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. పిల్లలు రోజులో ఎంతసేపు మొబైల్, ఇతర స్క్రీన్లను చూస్తున్నారు? రాత్రివేళల్లోనూ ఫోన్లు ఉపయోగిస్తున్నారా? అనే విషయాలను తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించాలని సూచించారు. స్క్రీన్ టైమ్‌ను తగ్గించేందుకు కేవలం ఆంక్షలు విధించడం కంటే పిల్లల్లో క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యకలాపాలపై ఆసక్తి పెంచడం ద్వారా సహజంగానే మొబైల్ వినియోగాన్ని తగ్గించవచ్చని మోదీ అన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్?ఈపీ)ను ప్రస్తావించిన ప్రధాని పిల్లలను తరగతి గదికే పరిమితం చేయకూడదని అన్నారు. నిజ జీవిత నైపుణ్యాలు, వివిధ రకాల పనులు, సమాజంతో వారికి పరిచయం కల్పించాలని సూచించారు. విద్య కేవలం పుస్తకాల్లోని విషయాలకు పరిమితం కాకుండా జీవితాన్ని అర్థం చేసుకునేలా ఉండాలని పేర్కొన్నారు.

**మహిళల్లో క్యాన్సర్ అవగాహనపై ప్రశంస**

తన పరిసర ప్రాంతాల్లో మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న ఓ ఉపాధ్యాయురాలి ప్రయత్నాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో తాను రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎక్కువ మంది మహిళలు స్క్రీనింగ్ కోసం ముందుకు వస్తున్నారని, ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా నమోదైనట్లు మోదీ తెలిపారు.

**82 మంది ఉపాధ్యాయులకు జాతీయ పురస్కారాలు**

ఈ ఏడాది జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలకు మొత్తం 82 మంది ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఎంపికయ్యారు. ఇందులో పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం నుంచి 48 మంది, ఉన్నత విద్యా సంస్థలు, పాలిటెక్నిక్?ల నుంచి 21 మంది, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖకు చెందిన 13 మంది స్కిల్ ట్రైనర్లు ఉన్నారు.

## సెప్టెంబర్ 9వ తేదీ లోపు ఇరాన్‌పై దాడి

**న్యూఢిల్లీ :** ఇరాన్‌పై పునఃప్రారంభించిన సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు. అయితే, అవసరమైతే అమెరికా మళ్లీ దాడి చేయవచ్చని ఆయన హెచ్చరిక కూడా జారీ చేశారు. ఈ రెండు అంశాలు ఒక అతిపెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నాయి:ఇరాన్ జాతకం, వార్షిక అంచనాలు, రాబోయే ఆరు రోజుల పంచాంగాన్ని పరిశీలిస్తే, ప్రమాదం ఇంకా తొలగిపోలేదు. సెప్టెంబర్ 6, 8 తేదీలు ముఖ్యంగా ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. అయితే, దీనిని దాడి కచ్చితంగా జరుగుతుందని చెప్పే అంచనాగా పరిగణించలేము. ఈ తేదీలలో జరిగే ఏ సైనిక చర్య అయినా, ప్రతీకార దాడి అయినా, నౌకకు సంబంధించిన సంఘటన అయినా, లేదా సాంకేతిక వైఫల్యం అయినా ఉద్రిక్తతలను పెంచవచ్చు.ఇరాన్‌పై అమెరికా చేపట్టిన కొత్త సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని సెప్టెంబర్ 2న ట్రంప్ అన్నారు. హోర్ముజ్ సమీపంలో అమెరికా సైన్యం ఇరాన్ రాడార్, క్షిపణి వ్యవస్థలు, సముద్ర మైన్లు అమర్చే పరికరాలను ధ్వంసం చేసిందని ఆయన పేర్కొన్నారు.అమెరికా ఎప్పుడైనా మరో దాడిని ప్రారంభించవచ్చని ట్రంప్ కూడా పేర్కొన్నారు. దీని అర్థం, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. మరో దాడి జరుగుతుందా లేదా అనేది ఇరాన్ ప్రతిస్పందన ,హోర్ముజ్‌లోని పరిస్థితిపై ఆధారపడి ఉంటుందిఅమెరికా జరిపిన తాజా దాడులతో ఇరాన్ జోర్డాన్, బహ్రెయిన్, కువైట్, ఇరాక్‌లలోని అమెరికా స్థావరాలు, ప్రయోజనాల వైపు క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. ఈ దాడులలో పలువురిని గగనతలంలోనే అడ్డుకున్నట్లు ఆ దేశం ప్రకటించింది. అమెరికా దాడుల్లో 18 మంది మరణించారని, 108 మంది గాయపడ్డారని ఇరాన్ పేర్కొంది. హోర్ముజ్ సమీపంలో జరిగిన వివాహ వేడుకపై కూడా దాడి జరిగిందని ఇరాన్ మీడియా నివేదించింది. పౌర మృతిపై వచ్చిన నివేదికలపై దర్యాప్తు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఈ సంఘటన పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఇరాన్ తన ప్రతీకార చర్యలను తీవ్రతరం చేస్తే, అమెరికా దీనిని ఒక కొత్త దాడికి ఆధారంగా ఉపయోగించుకోవచ్చు. మరోవైపు, ఇరాన్ మౌనం దాని సొంత దేశంలోనే బలహీనతగా భావించబడవచ్చు.సెప్టెంబర్ 6వ తేదీ ఆకస్మిక సైనిక లేదా సాంకేతిక సంఘటనకు అత్యంత అవకాశం ఉన్న రోజు. సెప్టెంబర్ 8వ తేదీ ప్రత్యర్థి పక్షం ద్వారా మరో ప్రధాన చర్య లేదా ఎదురుదాడికి వేదిక కావచ్చు.సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని ట్రంప్ చెబుతున్నప్పటికీ, సెప్టెంబర్ 9వ తేదీకి ముందే యుద్ధం మరో మలుపు తిరగవచ్చు. ఆ తర్వాత కాల్పులు పూర్తిగా ఆగిపోయే అవకాశం లేదు. కానీ, చర్చల కోసం యుద్ధం తిరిగి ప్రారంభమయ్యే అవకాశం మాత్రం ఖచ్చితంగా పెరుగుతుంది

## ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై జేపీసీ.

**న్యూఢిల్లీ :** విదేశీ విరాళాల (నియంత్రణ) సవరణ బిల్లు, 2026 పై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేశారు. బిహార్ బీజేపీ ఎంపీ, లోక్‌సభలో బీజేపీ చీఫ్ విప్ డాక్టర్ సంజయ్ జైస్వాల్ ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో కూడిన జాయింట్ కమిటీ, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, పలు అంశాలను పరిశీలించనుంది. ఈఅఖీం జాయింట్ పార్లమెంటరీ కమిటీలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు ఉన్నారు. బీజేపీ నుంచి డాక్టర్ సంజయ్ జైస్వాల్, భర్తృహరి మహతాబ్, తేజస్వి సూర్య, కమలేష్ జంగ్డే, ముఖేష్ కుమార్ చంద్రకాంత్ దలాల్, డాక్టర్ నిషికాంత్ దూబే, విష్ణు దయాళ్ రామ్, అనంత్ నాయక్, అరవింద్ ధర్మపురి సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ తరపున ఆంటో ఆంటోనీ, కెప్టెన్ విరియాటో ఫెర్నాండెజ్, మహ్మద్ హమ్దుల్లా సయీద్, కాళీ చరణ్ ముండా ఉన్నారు.ఈ ప్యానెల్‌లోని ఇతర లోక్‌సభ ఎంపీలలో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన జియా-ఉర్-రెహమాన్, టీఎంసీకి చెందిన కళ్యాణ్ బెనర్జీ, డీఎంకేకు చెందిన ఎ. రాజా, టీడీపీకి చెందిన లావు శ్రీ కృష్ణ దేవరాయలు, శివసేనకు చెందిన నరేష్ గణపత్ మస్కే, జేడీ(యూ)కి చెందిన కౌశలేంద్ర కుమార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ-శరద్చంద్ర పవార్, ఎన్‌సీపీ-ఎస్పీకి చెందిన సుప్రియా సూలే, ఐయూఎంఎల్‌కు

## రామనామ స్మరణతో మార్మోగిన మహా పాదయాత్ర




**నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 5** శ్రావణమాసం శనివారం సందర్భంగా నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుంచి ఎల్లారెడ్డి రామాలయం వరకు నిర్వహించిన మహా పాదయాత్ర భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా సాగింది. అంజనాద్రి క్షేత్రస్థాపకులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆధ్యాత్మిక యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే అంజనాద్రి క్షేత్రం వద్ద భక్తుల సందడి నెలకొంది. అంజనాద్రి క్షేత్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర నర్సింగ్‌రావుపల్లి గేటు, మాగి గేట్, గోర్గల్ గేట్, నిజాంసాగర్, సుల్తాన్‌నగర్, బొగ్గుగుడిశ, హాసన్‌పల్లి మీదుగా ఎల్లారెడ్డి రామాలయం వరకు కొనసాగింది. యాత్ర పొడవునా భక్తులు రామనామ స్మరణ చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. జై శ్రీరామ్ నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. ఈ పాదయాత్రలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారుల నృత్యాలు, కోలాటాలు, లవకుశుల వేషధారణతో రామాయణ ఘట్టాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శిస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. భక్తి గీతాలు, రామనామ సంకీర్తనలతో యాత్ర ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. దారిపొడవునా భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ రాముడి నామస్మరణతో ముందుకు సాగారు. చివరగా ఎల్లారెడ్డి రామాలయానికి చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రావణమాసంలో రామభక్తితో నిర్వహించిన ఈ మహా పాదయాత్ర భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. భారీగా భక్తులు పాల్గొనడంతో ఎల్లారెడ్డి రామాలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ఇస్రోజీవాడిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పాఠశాల సిబ్బంది, విద్యార్థులు**




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5: ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యాబోధన, క్రమశిక్షణ, నైతిక విలువలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుతూ వారిని సన్మానించడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో మంచి నడవడిక, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేదశ్రీ, రంజిత, మౌనిక, ప్రీ-ప్రైమరీ టీచర్ జ్యోతి, ఆయమ్మ ఇంద్రతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.

## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.

సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

## భావి భారత పౌరుల రూపకల్పనలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**నిజాంసాగర్, సెప్టెంబర్ 5: ప్రజా జ్యోతి** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంసాగర్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులను చెడు ప్రభావాల నుంచి దూరంగా ఉంచుతూ మంచి చెడుల మధ్య తేడాను గుర్తించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీహెచ్ మనోజ్, ఎంపీడీవో శివకృష్ణ, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పండరి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య, పీఆర్టీయూ నాయకులు సంతోష్ కుమార్, భాస్కర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖాధికారి వై. తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

సన్మానిత ఉత్తమ ఉపాధ్యాయులు:

కె. బాలప్రసాద్ మల్లూరు;
బి. జోసెఫ్ రత్నకాంత్ అచ్చంపేట;
టి. సంగమిత్ర నిజాంసాగర్;
ఆర్. రమాదేవి గోర్గల్;
ఏ. లక్ష్మణ్ గౌడ్ మల్లూరు తండా;
ఐ. బాలరాజు నిజాంసాగర్;
కె. రమాదేవి నిజాంసాగర్;
జే. రాజు నిజాంసాగర్.

మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

ముగ్గురు అరెస్ట్

రూ.14,050 నగదు, బైక్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం



రాజంపేట, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే స్పందించిన రాజంపేట పోలీసులు అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. పోలీసుల రాకను గమనించినప్పటికీ పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తనిఖీల్లో నిందితుల వద్ద నుంచి రూ.14,050 నగదు, ఒక బైక్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు రాజంపేట ఎస్సై భువనేశ్వర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా మండల పరిధిలో పేకాట, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని ఎస్సై భువనేశ్వర్ తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నా, పేకాట ఆడుతున్నా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందిస్తే పేర్లు గోప్యంగా ఉంచుతాం మండలంలో ఎక్కడైనా పేకాట లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ప్రజలకు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై సూచించారు. సమాచారం అందించే వారి వివరాలు, పేర్లను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో మండలంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు మరింత ముమ్మరం చేస్తామని ఎస్సై భువనేశ్వర్ తెలిపారు.

## ఇస్రోజీవాడిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పాఠశాల సిబ్బంది, విద్యార్థులు**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 5: ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యాబోధన, క్రమశిక్షణ, నైతిక విలువలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుతూ వారిని సన్మానించడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో మంచి నడవడిక, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేదశ్రీ, రంజిత, మౌనిక, ప్రీ-ప్రైమరీ టీచర్ జ్యోతి, ఆయమ్మ ఇంద్రతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967